



# విజయభాను







విశాఖపట్నం, శుక్రవారం 16-08-2019 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 42 సంచిక : 293 పేజీలు : 8 వెల : 1 రూపాయి




## మోదీకి రాఖీ కట్టిన చిన్నారులు, మహిళలు

దిల్లీ: రాఖీ పూర్ణిమ సందర్భంగా చిన్నారులు, మహిళలు ప్రధాని మోదీకి రాఖీ కట్టారు. ప్రధాని నివాసంలో పాఠశాల విద్యార్థులు, పలు శాఖలకు చెందిన మహిళలు, బ్రహ్మకుమారీలు మోదీకి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మోదీ వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడున్న చిన్నారులతో మెదీ సరదాగా ముచ్చటించారు.

అంతకు ముందు మోదీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్ర కోటపై జాతీయ జెండాను ఎగురవేసి ప్రజలకు రక్షాబంధన్, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అందరికీ రక్షాబంధన్, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. నా సోదరీ, సోదరీమణులందరికీ సంతోషం, ప్రశాంతత చేకూరాలని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు.

### మెరుగైన భారతావని నిర్మాణానికి

# పటిష్ఠ చర్యలు

### మహనీయుల త్యాగాలఫలమే స్వాతంత్ర్యం

### ఘనంగా 73వ స్వాతంత్ర్య దినోత్సవం

### లాల్‌ఖిలాపై త్రివర్ణపతాక రెపరెపలు

దిల్లీ: అధికరణ 370 రద్దు నిర్ణయంతో సర్దార్ పటేల్ లాంటి స్వాతంత్ర్య సమరయోధుల కలలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ముమ్మారు తలాక్ లాంటి దురాచారాలను రూపుమాపుతూ మెరుగైన భారతావని నిర్మాణానికి పటిష్ఠ చర్యలు

తరువాయి 2లో..





## తెలంగాణలో రాఖీ పండుగ..

శ్రావణ పౌర్ణమి రాఖీ పండుగగా ప్రసిద్ధి చెందింది. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆయన సోదరీమణులు రాఖీ కట్టి ఆశీర్వదించారు.



### శాంతి, అహింసా ఆయుధాలుగా

# స్వాతంత్ర్యం లభించింది

### స్వాతంత్ర్యం అనేది ప్రభుత్వ విధానం కావాలి

### త్వరలో 2.66 లక్షల ఉద్యోగాలు

### ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తాం

### స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ముఖ్యమంత్రి జగన్

విజయవాడ: విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానంలో 73వ స్వాతంత్ర్యవేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అంతకుముందుకు ఆయన పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పతాక ఆవిష్కరణ అనంతరం విధినిర్వహణలో ప్రతిభ కనబరిచిన పలువురు అధికారులకు సీఎం జగన్ పతకాలు ప్రదానం చేశారు. అనంతరం రాష్ట్ర ప్రజలను

తరువాయి 2లో..

## జమ్ముకశ్మీర్ ప్రజలకు ముప్పు వాటిల్లనివ్వం

శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గవర్నర్ సత్యపాల్ మాలిక్ షేర్-ఇ-కశ్మీర్ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం సైనికుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకలకు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్ సైతం హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యపాల్ మాలిక్ మాట్లాడుతూ.. జమ్ముకశ్మీర్ ప్రజల ఉనికికి ఎప్పటికీ ముప్పు వాటిల్లదు. ప్రాంతీయ సంస్కృతులకు భారత రాజ్యాంగం ఎంతో విశిష్టతను కల్పించింది. ఇటీవల కేంద్రం తీసుకొన్న నిర్ణయం వల్ల రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుంది. ఆదివాసీ తెగలకు రాజకీయ ప్రాతినిధ్యం వహించే అవకాశం లభిస్తుంది. కశ్మీరీ పండిట్లను తిరిగి తమ సొంత ప్రాంతానికి తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఉగ్రవాద నిరోధానికి తీసుకుంటున్న చర్యల్ని ప్రభుత్వం కొనసాగిస్తుంది అని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపులో ఉన్నాయని స్పష్టం చేశారు. ఏడాది గవర్నర్ పాలనలో ప్రజలకు ప్రజాస్వామ్య వ్యవస్థపై

తరువాయి 2లో..

# దేశం సర్వతోముఖాభివృద్ధి చెందాలి

### ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు .. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై శకటాల ప్రదర్శన



విశాఖపట్నంః పోలీసు బ్యారెక్స్ లో నిర్వహించిన 73వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఇన్ చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర పశుసంవర్ధక మరియు మార్కెటింగ్ శాఖా మంత్రి మోపిదేవి వెంకటరమణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి వందనం స్వీకరించారు. అనంతరం ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై నివేదించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై శకటాలను ప్రదర్శించారు. ఇందులో వ్యవసాయ శాఖ, డిఆర్డిఎ, విద్యాశాఖ, హౌసింగ్, వైద్య, ఆరోగ్య శాఖ, ఎస్సీ కార్పొరేషన్ మరియు సాంఘిక సంక్షేమ శాఖ, బి.సి. కార్పొరేషన్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, డ్వామా, పౌర సరఫరాలు, జివిఎంసి, కలెక్టర్ కార్యాలయం నుండి స్పందన, జిల్లా పరిషత్ మరియు పంచాయితీ శాఖ, ఐటిడిఎ, స్త్రీ మరియ శిశు సంక్షేమ శాఖ, అటవీ శాఖ, ఆర్డబ్ల్యుఎస్, ఎపిఎంఐపి, మత్యశాఖ, పంచాయితీరాజ్ మరియు ఆర్ అండ్ బి, ఎపిఇపిడిసిఎల్, పశు సంవర్ధక శాఖలు శకటాలు ఏర్పాటు చేశారు. ఇందులో డిఆర్డిఎ శకటానికి మొదటి బహుమతి, ఎపిఇపిడిసిఎల్ శకటానికి 2వ బహుమతి, జిల్లా పరిషత్ మరియు జిల్లా పంచాయితీ శాఖకు 3వ బహుమతి, కన్సలేషన్ బహుమతి స్పందన శకటానికి, వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన శకటానికి ప్రత్యేక బహుమతిని మంత్రి అందజేశారు. అనంతరం వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులు వేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఇందులో సాంఘిక సంక్షేమ శాఖ, పెన్ హైస్కూల్, పెందుర్తి, సాంఘిక సంక్షేమం, తదితర హైస్కూల్ కు చెందిన విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విద్యార్థులకు జ్ఞాపికలను మంత్రి అందజేశారు. ఎస్.సి., ఎస్.టి. బ్యాక్ లాగ్ ఉద్యోగాల నియామక పత్రాలను ఆయన అందజేశారు. అనంతరం వివిధ శాఖలలో తమ ప్రతిభ కనబరచిన జిల్లా అధికారులకు, ఉద్యోగులకు వాలంటీర్లకు, ఎన్.జి.ఓ.లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ఆస్తుల పంపిణీ చేశారు. ఇందులో మొత్తం 192.36 కోట్ల రూపాయల ఆస్తులను పంపిణీ చేశారు. ఇందులో డిఆర్డిఎ నుండి 8297 గ్రూపులకు 159.16 కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజి, స్త్రీ నిధి కింద 1992

తరువాయి 3లో..






## 24మంది భారతీయులను విడుదల చేసిన జిబ్రాల్టర్

లండన్: సిరియాకు తరలిస్తున్న ఇరానియన్ ఆయిల్ ట్యాంకర్‌లో పనిచేస్తూ పట్టుబడిన 24మంది భారతీయులను జిబ్రాల్టర్ విడుదల చేసింది. యూరోపియన్ యూనియన్ ఆంక్షలను ఉల్లంఘిస్తూ ముడిచమురు నౌకను సిరియా తీసుకెళ్తుండగా, బ్రిటిష్ మెరైన్ సాయంతో జిబ్రాల్టర్ అధికార వర్గాలు నెల రోజుల కిందట పట్టుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆ నౌకలో పనిచేస్తున్న భారతీయులను అదుపులోకి తీసుకున్నారు. కాగా, వారిని ఈరోజు విడుదల చేశారు.

దీనిపై నౌక కెప్టెన్ సంతోషం వ్యక్తం చేశాడు. నన్ను విడుదల చేసినందుకు చాలా సంతోషంగా ఉంది. నా విడుదలకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు అని ఆయన తెలిపారు. ఇక భారత విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి మురళీధరన్ కూడా దీనిపై స్పందించారు.




# జెండా పండుగ.. మువ్వన్నెల రెపరెపలు

## భారతజాతి సేవలు ఎనలేనివి

**దేశ అభివృద్ధిలో ఫార్మసీ రంగం ప్రధాన భాగం**
**నర్సీపట్నం డ్రగ్ ఇన్‌స్పెక్టర్ యుగంధర్**



నర్సీపట్నం: దేశ అభివృద్ధిలో ఫార్మసీ రంగం ప్రధాన భాగమని, ఈ రంగం ద్వారా భరతజాతి పొందుతున్న సేవలు ఎనలేనివని నర్సీపట్నం డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ యుగంధర్ రావు అన్నారు. 73వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సీపట్నం డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం వద్ద గురువారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన కెమిస్ట్‌లను ఉద్దేశించి మాట్లాడారు. మెడికల్ షాపుల్లో మందులు కొనుగోలు చేసే కష్టమర్లు పట్ల స్నేహభావంతో మెలుగుతూ వారిని గౌరవించిన నాడే మన జాతిని మనం గౌరవించుకున్న వాళ్లమౌతామన్నారు. తనను తాను చక్క దిద్దుకుంటూ సమాజాభివృద్ధికి పాటు పడితే దేశం అభివ అద్ధి చెందుతుందన్నారు. చంద్రయాన్ అంటూ అంతరిక్ష ప్రయోగాలు చేసే స్థాయికి చేరుకోవడం వల్ల మనదేశం అగ్రదేశాల స్థానంలో ఒకటిగా నిలవడం మనందరికీ ఎంతో గర్వకారణమన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను త్యాగం చేసి భారత దేశ ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని ప్రసాదించిన మహోన్నత వ్యక్తులను మనం ఎన్నడూ మరిచిపోకూడదన్నారు. భారతదేశం ఎన్నో సంస్కృతులకు పుట్టినిల్లని, సర్వమత సమానత్వంతో మన దేశం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందన్నారు.

## వాలంటీర్లు సేవా దృక్పదంతో పని చేయాలి

మాకవరపాలెం: వాలంటీర్లు సేవా దృక్పదంతో పని చేయాలని మాకవరపాలెం ఎంపిడిఒ అరుణశ్రీ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఇటీవల నియమితులైన గ్రామ వాలంటీర్లకు ఐటెండి కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ నేటి నుంచి గ్రామ వాలంటీర్లు విధుల్లోకి వెళ్లాలన్నారు. వారి విధి విధానాలు సక్రమంగా నిర్వర్తించాలని కోరారు. సేవా దృక్పదంతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి సత్యనారాయణ, పంచాఅయతీ సెక్రటరీ శివరామ్,ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఆగస్టు 15 వేడుకలు



నాతవరం: నాతవరంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాల యంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ యాదగిరీశ్వర రావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై వి.సత్య నారాయణలు జాతీయ జెండాలను ఎగురవేశారు. అదే విధంగా పలు పాఠశాలల్లో వేడుకలు ఘనంగా జరిగాయి.

## విజయవంతంగా రక్తదాన శిబిరం




నర్సీపట్నం: గురువారం 73వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా నర్సీపట్నం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వాసవి కళ్యాణ మండపంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ వ్యాపారి జాలుమూరి బంగార్రాజు ప్రారంభించారు. ప్రముఖ వ్యాపారి వెలగా నారాయణరావు ముందుగా రక్తాన్ని అందజేశారు. పట్టణంలో గల రోటరీ క్లబ్ సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు, న్యూ టీం సభ్యులు, యువకులు ఈ కార్యక్రమంలో పాల్గని 78 యూనిట్ల రక్తాన్ని సేకరించి విశాఖపట్నం రోటరీ బ్లడ్ బ్యాంకు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ వుడా సూర్యరావు, సెక్రెటరీ ఎం.మహేష్, ట్రెజరర్ వై. శ్రీనివాసరావు, రీజినల్ చైర్మన్ బేతిరెడ్డి విజయ్ కుమార్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. . అనంతరం కొయ్యూరు మండలం చిట్టెం పాడు గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు రోటరీ క్లబ్ సభ్యులు పద్మనాభుని కన్నయ్యశెట్టి కుమార్తె తేజస్విని పుట్టినరోజు సందర్భంగా ప్రాథమిక పాఠశాలకు 50 మంది విద్యార్థులు సరిపడా కంచాలు, గ్లాసులు పుస్తకాలు స్టేషనరీ, వాటర్ ఫిల్టర్, దుప్పట్లు అందజేసారు.

## ఘనంగా 73వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



శ్రీకాకుళం: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో ఘనంగా జరిగాయి. గురువారం 73వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా వందన కార్యక్రమానికి రాష్ట్ర రహదారులు, భవనాల శాఖామాత్యులు ధర్మాన కృష్ణదాస్ ముఖ్య అతిధిగా విచ్చేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని మంత్రి స్వీకరించి, ప్రజలను వుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మట్లాడుతూ, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. నవరత్నాల కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేసి ప్రజలకు స్వచ్ఛమైన, అవినీతి రహిత పాలనను అందించటమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. స్పందన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతీ గడపకు సంక్షేమ ఫలాలు అందించడానికి గ్రామ వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ అభివృద్ధికి రైతు భరోసా, జల శక్తి అభయాన్ ద్వారా భూగర్భజలాల పెంపు, వై.ఎస్.ఆర్. ఆరోగ్య శ్రీ , అమ్మ ఒడి కార్యక్రమం, వై.ఎస్.ఆర్. ఆసరా, పేదలందరికీ ఇళ్ళు, వై.ఎస్.ఆర్. పింఛను కానుక వంటి పధకాలను అందిస్తున్నట్లు తెలిపారు.

**స్వాతంత్ర్య సమరయోధులకు సత్కారం:**

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను మంత్రి, జిల్లా కలెక్టర్లు సన్మానించారు. వీరిలో కరకోలు రాజన్న భార్య జయలక్ష్మి, కరకోలు వెంకటపతి భార్య అమ్మాయమ్మ, మంత్రి బైరాగి కుమారుడు అప్పలరామయ్య, మల్లపురెడ్డి బైరాగినాయుడు భార్య జయలక్ష్మి, కోరాడ జగన్నాధం కుమారుడు రవీంద్రనాథ్‌లకు శాలువలు, మెమెంటోలతో సత్కరించారు.

**ప్రభుత్వ శకటాలకు బహుమతులు:-**

గ్రామీణ మంచినీటి సరఫరా విభాగానికి ప్రధమ బహుమతి, సమగ్రగిరిజన సంక్షేమ శాఖ శకటానికి ద్వితీయ, జిల్లా నీటియాజమాన్య సంస్థ శకటానికి తృతీయ బహుమతులు లభించాయి. సివిల్ సప్లైస్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థల శకటాలకు కన్సోలేషన్ ప్రైజులు లభించాయి.

అనంతరం ప్రభుత్వ విధి నిర్వహణలో విశిష్ట సేవలను అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను బహూకరించారు. అనంతరం ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్సును సందర్శించారు.

**సి.ఎం.కప్ వాలీబాల్ టోర్నమెంట్ గోడపత్రిక రిలీజ్:**

ఈ నెల 20 నుండి 22వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించనున్న సి.ఎం.కప్ వాలీబాల్ టోర్నమెంట్ గోడపత్రికను రిలీజ్ చేసారు

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె.నివాస్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆర్.ఎన్.అమ్మినాయుడు, అసిస్టెంట్ కలెక్టర్ ఎ.భార్గవ తేజ, సంయుక్త కలెక్టర్ పి.రజనీకాంతారావు, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు సాయికాంత్ వర్మ, జిల్లా రెవిన్యూ అధికారి కె.నాగేంద్ర ప్రసాద్, రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.రమణ, జిల్లా అధికారులు, తహశీల్దారులు, తదితరులు పాల్గొన్నారు.

## వార్డు వాలంటీర్లకు ఐ.డి కార్డులు అందజేసిన కె.కె.రాజు



విశాఖపట్నం : గురువారం విశాఖ ఉత్తర నియోజకవర్గం జోన్-4 సంబంధించిన వార్డు వాలంటరీలకు ఐ.డి కార్డులు ఇవ్వటం జరిగిందిదని తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొని అభ్యర్థులకు ఐ.డి కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సనపల చంద్రమౌళి ,జోన్-4 కమిషనర్ , జి.వి.యం.సి అధికారులు, రేయ్యి వెంకట రమణ, మధులతా నాయుడు, కె.వి.బాబా, పైడి రమణ, కటుమూరి సతీష్, కె.పి.రత్నాకర్, పి.సునీత, షేఖ్ జుబేర్, షేక్ బాబ్జి, యస్.పద్మారెడ్డి, రామలక్ష్మి, కె.చిన్నా, బి.గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

చోడవరం : మండలంలోని రాఖీ పౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. చోడవరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన వేడుకలలో వై.సి.పి పట్టణశాఖ మహిళా అధ్యక్షురాలు అల్లాడ భవానీ, బి.శ్యామల తదితరులు స్థానిక శాసన సభ్యులు కరణం ధర్మశ్రీకి రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి ఎమ్మెల్యేకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు జయదేవ్, పుల్లేటి వెంకటరావు పాల్గొన్నారు.



*కొత్తగా వచ్చిన ద్వారకా జోన్ సిఐ మురళి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన 13వ వార్డు వై.యస్.ఆర్.సీపీ. నాయకుడు సారిపిల్లి సంతోష్*

## నిరుద్యోగం ధరలు పెంచే ప్రభుత్వాలను గద్దె దింపాలి

విశాఖపట్నం : 73వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం తాటిచెట్లపాలెం 28 బస్టాప్ వద్ద ఆటోడ్రైవర్లు జాతీయ పతాకాన్ని ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ సోనమ్మ ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభనుద్దేశించి ఆటో సంఘం నగర గౌరవాధ్యక్షులు జి.వామనమూర్తి మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం ధరలను పెంచిన ప్రభుత్వాలను గద్దె దింపాలని 73వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా నిరుద్యోగం అధిక ధరలను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని మండిపడ్డారు. ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ పేరుతో ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేటీకరించి పరమనెంట్ ఉద్యోగుల సంఖ్యను తగ్గించి నిరుద్యోగాన్ని పెంచే ఈ ప్రభుత్వాల విధానాలను కార్మికవర్గం తిప్పికొట్టాలని కోరారు.

మొదటి పేజీ తరువాయి

## మెరుగైన భారతావని నిర్మాణానికి పటిష్ట చర్యలు

తీసుకుంటున్నామన్నారు. 73వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన ఆయన అనంతరం జాతినుద్దేశించి ప్రసంగించారు.

***స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..***

అందరికీ రక్షాబంధన్, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. నా సోదరీ, సోదరీమణులందరికీ చాలా సంతోషం, ప్రశాంతత చేకూరాలని ప్రార్థిస్తున్నాను. మనం స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకోవడం వెనక ఎందరో మహానుభావుల ప్రాణత్యాగం ఉంది. వారి ప్రాణాలను పణంగాపెట్టి దేశం కోసం పోరాడారు. మన స్వాతంత్ర్యం కోసం ఎందరో ఉరి తాళ్లకు బలయ్యారు. నేను వారందరినీ గుర్తు చేసుకుంటున్నాను. వారి త్యాగాల వల్ల స్వేచ్ఛతో పాటు మన దేశం పురోగతిలో ముందుకు దూసుకెళ్తోంది. ఎన్నో రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాం అంటూ ప్రధాని తన ప్రసంగాన్ని ప్రారంభించారు.

***రైతులకు అండగా ఉంటాం..***

మద్దతు ధర, పింఛన్ల పథకాల ద్వారా రైతులకు, కార్మికులకు సాంత్వన లభిస్తోంది. నీటి సంరక్షణ కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఉండాలని భావించి ఎప్పుడూ లేని విధంగా జలశక్తి మంత్రిత్వశాఖను ఏర్పాటు చేశాం. ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాల్సిన అవసరం ఉంది. వాన నీటి సంరక్షణకు ముందుకొచ్చేవాళ్లని తగినంత ప్రోత్సాహం అందిస్తాం.

***ప్రజల కష్టసుఖాలు ఎరిగి నడుచుకుంటున్నాం..***

2014 ఎన్నికలకు ముందు దేశం మొత్తం కలియ తిగిరాను. ఆ సమయంలో ప్రజల కష్ట సుఖాలను ప్రత్యక్షంగా చూశాను. దేశం పట్ల మనసులో ఏమనుకుంటున్నారో పసిగట్టగలిగాను. ప్రతి ఒక్కరూ దేశంలో మార్పు రావాలని కోరుకున్నారు. ఐదేళ్ల మా పనితనంతో 2019లోనూ ప్రజలను మెప్పించగలిగాం. వ్యవస్థలను గాడిలో పెట్టాం. వేగవంతంగా పనిచేసేలా ముందుకెళుతున్నాం. ఎన్డీఆర్ఎఫ్ దళాల సేవలు ప్రశంసనీయం

***ఒకే దేశం.. ఒకే రాజ్యాంగం..***

జమ్ముకశ్మీర్‌కు స్వయంప్రతిపత్తి కల్పించే అధికరణ 370 రద్దుతో ఒకే దేశం ఒకే రాజ్యాంగం కల సాకారమైందని మోదీ అన్నారు. ఈ కీలక నిర్ణయానికి పార్లమెంటులో మూడు వంతుల మద్దతు లభించిందన్నారు. 70 ఏళ్లలో చేయలేనిది 70 రోజుల్లోనే పూర్తి చేసి చూపించామన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ కలయైన ఒకే దేశం ఒకే జెండాను సాకారం చేయగలిగామన్నారు. స్వయంప్రతిపత్తితో అనివీతి పెరిగిపోయిందని.. మహిళలు, యువకులు, గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వ సాహసోపేత నిర్ణయంతో కశ్మీర్ ఇక అభివృద్ధిలో పరుగులు పెట్టనుందన్నారు. ఉగ్రవాద కార్యకలాపాలకు సైతం తెరపడనుందన్నారు.

***ఎర్రకోట వేదికగా ప్రధాని కీలక నిర్ణయం***

దేశ రక్షణ విషయంలో తనదైన శైలిలో దూసుకుపోతున్న ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోట సాక్షిగా కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. త్రివిధ దళాల్లో మార్పులే లక్ష్యంగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. త్వరలో త్రివిధ దళాల సమన్వయం కోసం ఒక చీఫ్‌ను నియమించనున్నామని ప్రకటించారు. ఆయన్ని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్‌గా (సీడీఎస్) వ్యవహరించనున్నారు. దీని ద్వారా సైనిక విభాగాల మధ్య మెరుగైన సమన్వయానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. దేశాల మధ్య పరిస్థితులు త్వరితగతిన మారుతున్నాయని.. రక్షణ సాంకేతికతలో పెను మార్పులు సంభవించాయన్నారు. ఈ తరుణంలో ఏదో ఒక సైనిక విభాగంపై ఆధారపడడం సరికాదని.. త్రివిధ దళాలను సమన్వయ పరుచుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. దేశ భద్రత, ముఖ్యంగా మిలిటరీ వ్యవహారాల్లో ప్రధానికి సీడీఎస్ సాయపడనున్నారు. ఈ నిర్ణయాన్ని పలువురు ప్రముఖులు గొప్ప సంస్కరణగా అభివర్ణించారు.

సీడీఎస్‌ను త్రివిధ దళాల్లోని ఏదో ఒక విభాగం నుంచి ఎన్నుకోనున్నారు. మూడు దళాల్లోని సీనియర్ అధికారిని ఎన్నుకునే అవకాశాలు ఉన్నాయని నిపుణులు అభిప్రాయపడ్డారు. కార్గిల్ యుద్ధం తరవాత రక్షణ సంస్కరణలపై ఏర్పాటైన కె.సుబ్రహ్మణ్యం కమిటీ.. తొలిసారి సీడీఎస్ నియామకాన్ని సిఫార్సు చేసింది. అనంతరం రక్షణ దళాల ఉన్నతాధికార వ్యవస్థలో మార్పుల కోసం ఏర్పాటైన నరేశ్ చంద్ర కమిటీ సైతం సీడీఎస్ వ్యవస్థ ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది. దివంగత నేత మనోహర్ పారికర్ రక్షణ మంత్రిగా ఉన్న సమయంలోనే సీడీఎస్ నియామకానికి సంబంధించి కొన్ని సంకేతాలిచ్చారు. కానీ, రాజకీయపరమైన నిర్ణయాల్లో భాగంగా ఆయన తిరిగి సొంత రాష్ట్రం గోవాకు వెళ్లిపోవడంతో ఆ ప్రతిపాదన మరుగున పడింది.

## శాంతి, అహింసా ఆయుధాలుగా స్వాతంత్ర్యం లభించింది

ఉద్దేశించి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం చేశారు. మన తలరాతలను మనమే మార్చుకోవాలన్నారు. స్వాతంత్ర్య సాధనకు ఎన్ని పోరాటాలు చేయాలో మన స్వాతంత్ర్య ఉద్యమం చెబుతోందన్నారు. ప్రధానంగా శాంతి, అహింసా ఆయుధాలుగా స్వాతంత్ర్యం తెచ్చుకున్నామని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం ఓ నినాదం కాకుండా ప్రభుత్వ విధానం కావాలని అన్నారు. ప్రాథమిక హక్కులు రాజ్యాంగానికి ఆత్మ వంటివని అంబేడ్కర్ చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు.

***ప్రజల అవసరాలకు అనుగుణంగా నవరత్నాలు***

ప్రజల అవసరాలకు అనుగుణంగా నవరత్నాలను రూపొందించామని ముఖ్యమంత్రి జగన్ వెల్లడించారు. భారతదేశ రాజకీయ చరిత్రను మలుపు తిప్పేలా సామాజిక న్యాయానికి చట్టాలు తీసుకొచ్చామన్నారు. అవినీతి రూపుమాపేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామ రూపురేఖలు మార్చేందుకు గ్రామసచివాలయాలు తీసుకొచ్చామని, రైతులుకు, పేదలకు ఉచితంగా విద్యుత్ ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని జగన్ అన్నారు. పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగాలు కచ్చితంగా స్థానికులకే ఇస్తామన్నారు. పరిశ్రమలకు దరఖాస్తు చేస్తున్నప్పుడే స్థానికులకు శిక్షణ ఇచ్చి వెన్నదన్నుగా నిలబడాలని నిర్ణయించామన్నారు. సామాజిక న్యాయం చరిత్రలోనే లేని విధంగా బడుగు, బలహీన వర్గాల మహిళలకు పెద్దపీట వేశామన్నారు. బీసీ కమిషన్ ఏర్పాటు చేస్తున్న మొట్టమొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని గట్టిగా చెప్పగలనన్నారు. బీసీ కులాలు అంటే భారతీయ సంస్కృతి, నాగరికతలకు బ్యాక్ బోన్ క్లాసులుగా చూస్తామని చెప్పాం. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు నామినేటెడ్ పదవులకు 50 శాతం రిజర్వేషన్లు ఇస్తూ చట్టం చేశాం. బీసీ,ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు నామినేటెడ్ పనుల్లోనూ 50 శాతం రిజర్వేషన్లు ఇస్తూ చట్టం చేశాం అని సీఎం జగన్ అన్నారు.

***కౌలు రైతులకు అండగా..***

భూ యజమాని హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లకుండా కౌలు రైతుల కోసం వైఎస్ఆర్ రైతు భరోసా కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి అన్నారు. దీంతోపాటు ఉచితంగా పంటల బీమా కల్పించామన్నారు. కార్పొరేట్ సంస్కృతిని మార్చేందుకు పాఠశాల విద్యా నియంత్రణ పర్యవేక్షణ చేశామన్నారు. పేద, మధ్య తరగతి కుంటుంబాలకు అండగా నిలిచిన ప్రభుత్వం మనదని చెప్పడానికి గర్వపడుతున్నానని సీఎం జగన్ అన్నారు.

***జీడీపీ ఒక్కటే కాదు..***

కేవలం జీడీపీని మాత్రమే కాకుండా మానవ అభివృద్ధి సూచికను కూడా మెరుగు పరచాలని నిర్ణయించామని సీఎం జగన్ అన్నారు. పల్లెల్లో ఉన్నవారికి కూడా సంక్షేమాన్ని అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గ్రామాలు బాగుంటేనే రాష్ట్రం బాగుపడుతుందని నమ్ముతున్నా. పంచాయతీల్లో గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేస్తున్నాం. పట్టణాల్లో వార్డు సచివాలయాలు ఏర్పాటు చేస్తున్నాం. శాశ్వత ఉద్యోగాలతోపాటు గ్రామ, పట్టణ ప్రాంతాల్లో ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్‌ని నియమించాం. వాలంటీర్ల వ్యవస్థ ప్రారంభానికి ఇవాళే శ్రీకారం చుడుతున్నాం. మరో 2.66 లక్షల ఉద్యోగాలను ఇవ్వబోతున్నాం అని సీఎం చెప్పారు.

***పాఠశాలల రూపురేఖలు మార్చబోతున్నాం..***

రానున్న మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చబోతున్నామని సీఎం ప్రకటించారు. బడులు ప్రారంభించేనాటికి విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు, బూట్లు అందిస్తామన్నారు. కేజీ నుంచి పీజీ వరకు ప్రతి స్థాయిలోనూ పేద కుటుంబాల పిల్లలకు అండగా ఉంటామన్నారు. నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. రూ.1000 ఉన్న పింఛన్ సొమ్మును రూ.2,250కి తీసుకెళ్లామన్నారు. ఏటా రూ.250 పెంచుకుంటూ భవిష్యత్‌లో దీనిని రూ.3వేలు చేస్తామన్నారు. పింఛన్ అర్హత వయస్సును 65 నుంచి 60 ఏళ్లకే తగ్గించిన విషయాన్ని సీఎం ప్రస్తావించారు.

## జమ్మూకశ్మీర్ ప్రజలకు ముప్పు వాటిల్లనివ్వం

పూర్తి స్థాయి అవగాహన కల్పించే ప్రయత్నం చేశానన్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు భారీ ఎత్తున పాల్గొని ఉగ్రవాద, వేర్పాటువాదులకు సరైన సమాధానం చెప్పారన్నారు.

అధికరణ 370ని అచేతనం తర్వాత జరుగుతున్న తొలి స్వాతంత్ర్య వేడుకలు కావడంతో జమ్మూకశ్మీర్‌లో భారీ ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రముఖ రాజకీయ నాయకులెవరూ ఈ వేడుకలకు హాజరుకాలేదు. ప్రత్యేకంగా జారీ చేసిన పాసులు కలిగి ఉన్న వారిని మాత్రమే స్టేడియంలోకి అనుమతించారు. ఎలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించలేదు. కొంతమంది ఉత్సాహంతో స్టేడియంలో వందేమాతరం, భారత్ మాతాకీ జై నినాదాలు చేయడం గమనార్హం.

## మణి భూషణ్ కు ఉత్తమ పర్యాటక సేవ అవార్డు



విశాఖపట్నం : నగరానికి చెందిన ప్రముఖ పర్యాటక స్వచ్ఛంద సంస్థ డిజిటల్ వీడియోస్ మరియు విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్, టీవీ టూరిజం ఛానల్ అధినేత మరియు ఫిలిం డైరెక్టర్ అయిన ఆర్.మణి భూషణ్ కుమార్ గురువారం నగరంలోని పోలీస్ బ్యారేక్ గ్రౌండ్ నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా, సమాజ సేవలో... ఉన్నతమైన ఆశయాలు కలిగిన వ్యక్తులను ... విశాఖపట్నం జిల్లా యంత్రాంగం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 73వ స్వాతంత్ర దినోత్సవ 2019 వేడుకల్లో మణి భూషణ్‌కు 21 సంవత్సరాలుగా పర్యాటక రంగ అభివృద్ధికి వారు చేస్తున్న సేవలను గుర్తిస్తూ పర్యాటక రంగం అభివృద్ధికి వారు చేస్తున్న కృషిని అభినందిస్తూ మోపిదేవి వెంకటరమణ రావు , పశు సంవర్ధక, మత్స్య, మార్కెటింగ్ శాఖామంత్రి మరియు విశాఖపట్నం జిల్లా ఇన్చార్జి మంత్రి వినయ్ చంద్, కలెక్టర్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ ప్రతిష్టాత్మక రాష్ట్ర ప్రభుత్వ ప్రశంసాపత్రాన్ని... అవార్డును... అందచేసి మణి భూషణ్ వారి సేవలను కొనియాడారు.

# ఎందరో మహానుభావులు.. అందరికీ వందనాలు..

## విశాఖ నగరవాసులకు స్వాతంత్ర్య అభివందనాలు .. జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన



విశాఖ సిటీ : స్వాతంత్ర్యం పొందడానికి కృషి చేసిన ఎందరో మహానుభావులు. వారందరికీ పేరు పేరున అభివందనాలు అని జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన 73వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. విశాఖ నగర వాసులందరికి అభినందనలు తెలియజేసుకుంటున్నారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కమిషనర్ సృజన మాట్లాడుతూ.. విశాఖను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్ది, నిరంతర మంచి నీటి సరఫరా, మురుగునీటిపారుదల, స్మార్ట్ వీధులు , గ్రీన్‌స్పేస్ డెవలప్‌మెంట్, భూగర్భ విద్యుత్‌లైన్లు, తీరప్రాంత రక్షణ, బీచ్ రోడ్డు అభివృద్ధి, అందరికి గృహాలు మొదలైనవి ప్రతిపాదించడం జరిగిందన్నారు. స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, స్వచ్ఛ విశాఖలో భాగంగా చెత్త రహిత నగరంగా, బహిరంగ మలవిసర్జన రహిత నగరంగా కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్టిఫికేట్‌ను అందజేసింది. జివియంసికి 2018-19 ఆర్థిక సంవత్సరంలో రూ.302 కోట్లు ఆస్తిపన్ను, ఖాళీస్థలం పన్ను క్రింద వసూలు చేయుట జరిగినది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2019-2020 క్రింద జూలై నెల వరకు 126 కోట్లు వసూలు అయినది. నీటిపన్ను క్రింద 2018-19 ఆర్థిక సంవత్సరంలో 23.75 కోట్లు వసూలు కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 11.15 కోట్లు వసూలైనట్లు తెలిపారు. ఎల్ఈడీ లైట్ల వినియోగం ద్వారా సిటీ ఆఫ్ లైట్స్‌గా విశాఖ దేశవ్యాప్తంగా కీర్తినార్జించింది. చెత్తనుండి విద్యుత్ ఉత్పత్తికి పనులు డిశంబరు నాటికి పూర్తి చేయనున్నారు.

జిల్లా ఇన్‌చార్జి మంత్రి మరియు మార్కెటింగ్‌శాఖా మంత్రి మోపిదేవి వెంకటరమణ, పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖామాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రజాప్రతినిధులకు, జిల్లా యంత్రాంగ సారధి మరియు జివిఎంసి ప్రత్యేక అధికారి వి.వినయ్ చంద్, జిల్లా న్యాయాధికారులు, సిటీ పోలీస్ యంత్రాంగం, వివిధ శాఖల అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, స్వయం సహాయ సంఘాలు, జి.వి.ఎం.సి అధికారులు, సిబ్బంది ముఖ్యంగా పారిశుధ్య కార్మికులకు జివిఎంసి తరుపున, నా తరుపున ధన్యవాదములు తెలియజేసుకుంటూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులందరికీ పేరు పేరునా కృతజ్ఞతాభి వందనాలు తెలుపుకుంటున్నానని జివిఎంసి కమిషనర్ సృజన పేర్కొన్నారు.



## యువతకు అండగా సిఎం జగన్మోహన్ రెడ్డి

**ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు (కన్నబాబురాజు)**



అచ్యుతాపురం : యువతకు అండగా నిరుద్యోగులకు లక్షలాది ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని యలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు (కన్నబాబురాజు) అన్నారు . గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల తహశీల్దార్ , ఎంపీడీఓ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ వాలంటీర్లు పార్టీలకు అతీతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు .అనంతరం వాలంటీర్లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ యు సుకుమార్ వర్మ (తేజ ), పెన్మెత్స వెంకట్రాజు (లోటస్ రాజు ) వైసిపి మండల కన్వీనర్ మారిశెట్టి సూర్యనారాయణ , మాజీ ఎంపీపీ చేకూరి శ్రీనివాసరాజు ,నర్మాల కుమార్ ,దేశంశెట్టి శంకరరావు , ద్వారపురెడ్డి బాబ్జి, కొరుపోలు చిన్నరావు , కూండ్రపు వెంకునాయుడు ,మోటూరు సంజీవి ,మడక చిన్న తదితరులు పాల్గొన్నారు .

## గ్రామ వాలంటీర్లకు గుర్తింపు కార్డులు అందజేత



అనంతగిరిః మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో వద్ద గ్రామ వాలంటీర్లకు గుర్తింపు కార్డులు అంద జేస్తున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవివి కుమార్, మరియు, అనంతగిరి తహసీల్దార్ వెంకట వర్రపసాద్, మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు శెట్టి ఆనంద్,తడబరిక మిథుల

అనంతగిరి, మండలంలోని పంచాయతీ లలో ఇటీవల ఎంపికైన గ్రామ వాలంటీర్లకు గురువారం గుర్తింపు కార్డులను అంద జేసినట్లుగా అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవివి కుమార్, తెలిపారు అనంతగిరి మండలం మొత్తం మీద సుమారు 243 మంది ఎంపికయ్యారని వీరిలో కొందరికి పంద్రాగస్టు రోజున అందించినట్లు గా పేర్కొన్నారు కొందరికి విద్యార్హత సంబంధించిన పత్రాలు లేకపోవడంతో వాటిని తీసుకు వచ్చి అందించాలని సూచించి నట్లుగా తెలిపారు ధృవపత్రాలు లేని వారికి అందించలేదని తెలిపారు వీరందరికీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రసంగాన్ని వీ సీ ద్వారా వినిపించి అనంతరం వారు చేపట్టవలసిన విధులను వారికి వివరించారు గ్రామవాలంటీరుగా భాధ్యతలు స్వీకరించి ప్రజలకు సేవచేయాలని ప్రజలనుంచి ఫిర్యాదులు లేకుండా ఉండాలని ఫిర్యాదులు వచ్చిన వాటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవివి కుమార్ తెలిపారు.

## జాతి, కుల, మత రహిత సమాజ నిర్మాణమే అసలైన స్వాతంత్ర్యం

భీమునిపట్నం: స్థానిక ఎం.ఎల్.ఎ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక ,క్రీడా శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు 73వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా భీమిలిలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భీమిలిలో చిన్న బజార్ నుంచి ఎక్స్ సర్వీస్‌మెన్ మెంబెర్స్‌తో కలిసి వాహనాలతో ర్యాలీ నిర్వహించారు, అలాగే యువజన విభాగ కమిటి 500 మీటర్లు జాతీయ జెండాతో పిల్లలు, పెద్దలు అందరితో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం భీమిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా అవంతీ శ్రీనివాసరావు మాట్లాడుతూ కుల మత బేధాలు లేకుండా హిందు, ముస్లిం, క్రిస్టియన్స్ అందరూ సమానమే అని అన్నారు, అంతే కాకుండా అవినీతి రహిత పాలనే ముఖ్యమంత్రి జగన్ ముఖ్య ఉద్దేశ్యం అని దీనికై అందరూ సహకరించాలని, ఇది పేదల ప్రభుత్వం అని అన్నారు.

### శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో

## 73వ స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకలు



బురుజుపేటః 73వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ అమ్మవారి దేవస్థాన కార్యాలయములో ఉపకమీషనర్ కార్యనిర్వాహణాధికారి జాతీయపతాకమును ఎగరవేశారు. ఈ కార్యక్రమములో ధర్మకర్తల మండలి ధర్మకర్తలు బి. సత్యరూపవాణి, వి. రామూర్తి, కె. శ్రీనివాస శర్మ (ముఖ్య అర్చక) ఎక్స్ ఆఫీసియో మెంబర్, దేవస్థానం సహాయ కార్యనిర్వాహణాధికారి వి. రాంబాబు, ఉపకార్యనిర్వాహక ఇంజనీరు సిహెచ్.వి. రమణ, సహాయ ఇంజనీరు కె.ఎస్.ఎన్. మూర్తి, పర్యవేక్షకులు ఎన్.వి.వి.ఎస్.ఎస్.ఏ.ఎన్. రాజు, పి. శ్రీనివాస్, ఏ. త్రిమూర్తులు, మరియు వేదపండితులు, సిబ్బంది, విద్యార్ధులు పాల్గొన్నారు.

## బాలభాను విద్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మన భారతీయ సంస్కృతి సంప్రదాయ విలువలు, క్రమశిక్షణ, నైతిక సమైక్య భావాలు ప్రపంచ దేశాలకు ఆదర్శనీయమని జగద్గురు పీఠం భౌగోళిక అద్యక్షుడు మాస్టర్ కె. పార్వతీ కుమార్ పేర్కొన్నారు. సహజమైన జీవ నదులు, పర్వతాలు, దట్టమైన అడవులు, వ్యవసాయ భూములతో భారత దేశం అనేక విలువైన వనరులతో మన దేశం అలరారుతున్నదన్నారు. ఏ దేశమేగినా.. ఎందుకాలిడినా.. పొగడరా నీ తల్లి భూమి భారతిని అని మాస్టర్ పార్వతీ కుమార్ హితవు పలికారు.

## దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్..

- అప్పన్న ఆశీస్సులతో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తాను
- మన అందరిదీ విద్య కులం
- పంద్రాగస్టు వేడుకల్లో మంత్రి అవంతి శ్రీనివాస్



మధురవాడ : మహా విశాఖ నాలుగో వార్డు పరిధి చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో 73వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి అవంతి శ్రీనివాస్ ముందుగా జాతీయ జండాను ఆవిష్కరించి విద్యార్థులను ఉద్దే శించి ప్రసంగించారు. ఎందరో మహానుభావుల త్యాగఫలం వలనే మనకు స్వాతంత్ర్యం లభించిందని కొనియాడారు, తన కృషి వల్లనే మధురవాడకి జూనియర్ కళాశాల వచ్చిందని, అప్పన్న ఆశీస్సులతో త్వరలోనే ప్రభుత్వ డిగ్రీ కాలేజీ వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు, ప్రతి విద్యార్థి కలలు కన్న భవిష్యత్తును సాకారం చేసుకోవాలన్నారు, విద్యార్థుల తల్లులు కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అమ్మ ఒడి పథకం త్వరలోనే అమలు చేస్తామని తెలిపారు, ప్రతి ఒక్కరూ చదువుతోపాటు వ్యక్తిత్వం కూడా పెంపొందించుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు సహాయంతో గత ఏడాది ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాలు మంత్రి అవంతి అందించారు. కార్యక్రమంలో వైకాపా నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్, జోనల్ కమిషనర్ బి రాము, ప్రధానోపాధ్యాయుడు రాజబాబు, నాలుగైదు వార్డుల వైకాపా అధ్యక్షులు, పార్టీ శ్రేణులు, నాయకులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం జోనల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రంలో ఎంపికైన వార్డ్ వాలంటీర్లకు ఐడి కార్డులు పంపిణీచేశారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాఖ సిటీ : భారత్ వికాస్ పరిషత్ కమిటీ వారి ఆద్వర్యంలో 73వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అక్కయ్యపాలెం వాగ్దేవి టాలెంట్ స్కూల్ లో ఘనంగా నిర్వహించినాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ వైద్యులు పద్మశ్రీ కూటికుప్పల సూర్యారావు హాజరై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకురావటంలో మహాత్మా గాంధీ చేసిన నిస్వార్ధ సేవలను , ఎందరో మహనీయుల త్యాగ ఫలాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఎస్.ప్రభాకర్ , బి.వి.పి.జాతీయ స్థాయి ఉపాధ్యక్షులు ఆర్.సి.జైన్, బి.వి.పి రాష్ట్ర స్థాయి ఉపాధ్యక్షులు వంకాయల సన్యాసిరాజు, దక్షిణ ప్రాంతీయ కార్యదర్శి ఎమ్.వి.వి.సత్యనారాయణ, ఉపాధ్యాయులు , విద్యార్థులు , సిబ్బంది పాల్గొన్నారు. సంస్కృతిక పోటీలలో విజేతలగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## దేశం సర్వతోముఖాభివృద్ధి చెందాలి



( మొదటి పేజీ తరువాయి )

గ్రూపులకు 24.28 కోట్ల రూపాయలు, ఎపిఆర్‌ఐజిపి కింద 1365 రైతులకు 1.09 కోట్ల రూపాయలు, బి.సి. కార్పొరేషన్ నుండి 30 మంది లబ్ధిదారులకు 0.21 లక్షలు, ఎస్.సి. కార్పొరేషన్ నుండి 106 మంది లబ్ధిదారులకు 7.57 కోట్ల రూపాయలు, 80 మంది విభిన్న ప్రతిభావంతులకు ట్రైసైకిల్స్ 15, వీల్ చైర్స్ 20, వినికిడి యంత్రాలు, తదితరమైనవి 5 లక్షల రూపాయలు విలువ గల ఆస్తులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్, నగర పోలీసు కమీషనర్ ఆర్.కె.మీన, విఎంఆర్డిఎ అధ్యక్షులు ద్రోణంరాజు శ్రీనివాసరావు, విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు ఎంవివి సత్యనారాయణ, శాసన మండలి సభ్యులు పివిఎన్ మాధవ్, శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, జిసిసి ఎండి టి. బాబూరావు నాయుడు, విఎంఆర్డిఎ కమీషనర్ పి. కోటీశ్వరరావు, విశాఖపట్నం డిఐజీ, జివిఎంసి కమీషనర్ డా. సృజన, జాయింట్ కలెక్టర్ ఎల్. శివ శంకర్, ట్రైనీ కలెక్టర్ ప్రతిష్ట, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.శ్రీదేవి, ఎ.ఓ ఎ. శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## విశ్వవిద్యాలయాలు జాతి నిర్మాణానికి వారధులు

**వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**



ఆంధ్రవిశ్వకళాపరిషత్: దేశభక్తి, సమైక్యభావన దేశానికి నిజమైన సంపదలుగా నిలుస్తున్నాయని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం ఉదయం ఏయూ బాస్కెట్‌బాల్ మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలు జాతి నిర్మాణానికి వారధులుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. నైతికత, విలువలతో కూడిన నాణ్యమైన విద్యను, సమిష్టిగా అందిస్తూ నిరక్షరాస్యత, పేదరికం, అవినీతి, టెర్రరిజం, నిరుద్యోగం, కాలుష్యం, బాల కార్మిక వ్యవస్థ, జనాభావిస్ఫోటనం వంటి సమస్యలకు పరిష్కారాలను చూపడం ఎంతో అవసరమన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### శాంతియుత సహజీవనమే స్వాతంత్ర్యం

దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని గర్వంగా జరుపుకుంటున్నాం. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటిన తరువాత కూడా ఈ జాతీయ పండుగను గర్వంగా జరుపుకోగలుగడమే మన దేశ ప్రజల గొప్పతనం. ఈ ఏడు దశాబ్దాలకు పైగా కాలంలో దేశం ఆశించిన మేర అభివృద్ధి చెంది ఉండకపోవచ్చు. మన ముందు మరె న్నో ఆకాంక్షలు ఉండవచ్చు. అయినా మనం సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడమే మన ప్రజల ఘనత. మత కలహాలు రాజుకుని అభివృద్ధికి నోచుకోలేని రాజ్యాలు ఎన్నో ఉన్నాయి. కానీ సామ్రాజ్యవాదశక్తులకు కన్నుకుట్టే విధంగా లౌకిక, ప్రజాస్వామ్య వ్యవస్థలను మనం పరిరక్షించు కుంటున్నాం. ఆహారరంగంలో స్వావలంబనే గొప్పగా భావిస్తున్న దశను దాటి అంతరిక్షంలోకి తొంగిచూస్తున్నాం. ఇటీవలి వరకు ప్రజాప్రాతిని ధ్య వ్యవస్థ, స్వతంత్ర న్యాయ వ్యవస్థ, ఎన్నికల కమిషన్ మొదలైనవి బలపడ్డాయి. సజావుగా దేశవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్నాయి. అయితే వెలుగు వెంట చీకటిలా ప్రపంచంలోనే గొప్ప ఆర్థికశక్తిగా ఎదుగుతున్నప్పటికీ, దేశంలో ఇంకా పేదరికం, ప్రాంతీయ సామాజిక అసమానతలు తొలిగిపోలేదు. ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయి. స్వావలంబన విధానాలు ప్రాధాన్యం పొందడం లేదు. నదీ జలాలను, సహజవనరులను పూర్తిగా వినియోగించుకోలేకపోతున్నాం. ప్రజాస్వామిక వ్యవస్థలను బలహీనపరిచే పోకడలు కూడా ఇటీవల పెరిగిపోయాయి. ఈ పోకడల పట్ల తక్షణం అప్రమత్తం కాకపోతే దీర్ఘకాలంలో ప్రజాస్వామిక మౌలిక స్వభావం దెబ్బతినే ప్రమాదం ఉన్నది. కేంద్రంలో బలమైన జాతీయ పక్షం అధికారం చేపట్టినంత మాత్రాన మన సమాఖ్య స్వభావానికి భంగం కలుగదనే భరోసా ఇవ్వడానికి బదులు రాష్ట్రాల హక్కులను హరించడం పెడధోరణి. అన్నిజాతులు, భాషలు, సంస్కృతులు వికాసం చెందడమే దేశానికి బలం చేకూరుస్తుంది. అన్నిజాతులు, సంస్కృతులు, మతాల వారు శాంతియుత సహజీవనం చేసినప్పుడే స్వాతంత్ర్యోద్యమ లక్ష్యాలు నెరవేరినట్టు. రాజ్యాంగంలో ప్రజాస్వామ్య వ్యవస్థ అని రాసుకున్నంత మాత్రాన సరిపోదు. ప్రజాస్వామిక స్వభావం ప్రభుత్వంలో ఉండాలె, ప్రజలలో కనిపించాలె. సమాజంలో సామరస్య జీవన విధానం నెలకొని ఉండాలె. కానీ ఇటీవల దేశవ్యాప్తంగా విద్వేష దాడులు పెరిగిపోతున్నాయి. అల్ప సంఖ్యాక, బలహీనవర్గాలపై దాడులు పెరిగిపోతున్నాయి. కొన్నివర్గాల ఆహార అలవాట్లను కూడా ఆక్షేపించే ఆధిపత్య ధోరణి పేట్రేగిపోతున్నది. మహిళల వేషధారణను కూడా కొన్ని మూకలు శాసించే పరిస్థితి ఏర్పడ్డది. దేశ ప్రజాస్వామిక స్వభావాన్ని దెబ్బతీయడానికి విచ్ఛిన్నశక్తులు ఎప్పుడూ పొంచి ఉంటాయి. దేశ సమైక్యతను దెబ్బతీయడానికి పరాయి దేశాల కుట్ర లు సాగుతుంటాయి. కానీ సమాజంలో ప్రజాస్వామిక సంస్కృతిని పెంచి కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. రాజ్యాంగ స్వభావానికి, స్వాతంత్ర్యోద్యమ లక్ష్యాలకు, లౌకికత్వ విలువలకు విరుద్ధంగా తలెత్తే వికృత పోడకలను అరికట్టవలసిన బాధ్యత అందరిపై ఉంటుంది. కానీ కొన్ని రాజకీయశక్తులే ఈ విభజన భావనలను ప్రేరేపించడం మరింత దారుణం. మన దేశం పాశ్చాత్యదేశాలకు దీటుగా ఆధునిక రాజ్యంగా ఎదుగుతున్న దశలో ఆయవుపట్టులో దెబ్బకొట్టినట్లు మతవిద్వేషాలు చెలరేగడం అభిలషణీయం కాదు. కుల, మత విద్వేషాలు సమాజాన్నే కాదు, ఆర్థికవ్యవస్థను కూడా దెబ్బతీస్తాయి. సమాజాన్ని కల్లోల పరిచి, ఆర్థిక సుస్థిరత, పారిశ్రామిక ప్రగతి సాధించడం అసాధ్యం. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఐదారువందల సంస్థానాలను విలీనం చేసుకోవడమే కాదు, దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న భిన్న జాతుల అస్తిత్వ కాంక్షలను తీర్చడం కోసం కొత్త రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణను చేపట్టవలసి వచ్చింది. తెలంగాణను ఏపీతో విలీనం చేయడం వంటి ఘోర తప్పిదాలు కొన్ని జరిగినప్పటికీ, పునర్వ్యవస్థీకరణ కచ్చితంగా ఒక ప్రజాస్వామిక ప్రక్రియ. దీనివల్ల దేశానికి కొత్తరూపు వచ్చింది. సమాఖ్య తత్వానికి పునాది పడ్డది. తెలంగాణ ఏర్పాటు వల్ల చేసిన తప్పిదాన్ని చక్కదిద్దుకోవడమే కాదు, ప్రజల ఆకాంక్షలు ప్రజాస్వామిక పద్ధతిలో నెరవేరుతాయనే భరోసా ఇచ్చినట్టయింది. ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు కూడా ఏర్పడటంతో వారి అస్తిత్వ కాంక్షలను గుర్తించినట్టయింది. ఇంకా ముందే ఈశాన్యంలో పలు చిన్న రాష్ట్రాలు ఏర్పడ్డాయి. సామాజిక బహుళత్వం అనివార్యంగా రాజకీయ రంగాన్ని ప్రభావితం చేసింది. దేశవ్యాప్తంగా అనేక కొత్తపార్టీలు ఆవిర్భవించాయి. ఈ క్రమంలో దేశం సమాఖ్య స్వరూపాన్ని సంతరించుకుంటున్నదనే వ్యాఖ్యానాలు వినిపించాయి. బీజేపీ 2014లో అధికారానికి వచ్చిన తరువాత మోదీ భాషణలు ఇందుకు బలం చేకూర్చాయి. కానీ మోదీ రెండవ పర్యాయం ప్రధాని పదవి చేపట్టిన తరువాత మాత్రం కేంద్రీకృత పోకడలు కనిపిస్తున్నాయి. ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన కొన్ని బిల్లులు ఇందుకు ఉదాహరణ. కేంద్రంలో జాతీయ పక్షం అధికారం చేపట్టినంత మాత్రాన మన స్వభావానికి భంగం కలుగదు.

## శాంతి వర్ధన విభిన్న ప్రతిభావంతుల ఆశ్రమ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



పెద్దాపురం : పెద్దాపురం మండలం పులిమేరు గ్రామంలో గల మానవతా విలువలు చాటి చెబుతున్న శాంతి వర్ధన విభిన్న ప్రతిభావంతుల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన 73 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకకు పెద్దాపురం డి.యస్.పి అరిటాకుల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాంతివర్ధన స్కూల్ సెక్రటరీ రాయవరపు వీరబాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా విచ్చేసిన డియస్‌పి, దివిలి చంటి పిల్లల డాక్టర్ ఇంధన జయ క్రిష్ణకి స్కూల్ పిల్లల అందరి తరుపున అభినందనలు తెలియజేశారు. ఈ స్కూల్ 2006 వ సంవత్సరం లో ముగ్గురు పిల్లలతో మొదలయి, ప్రస్తుతం సుమారు 100 మంది పిల్లలకు ఆశ్రయం కల్పిస్తుందన్నారు.2017 వ సంవత్సరం లో జెమిని టి.విలో ప్రచారమైన మేము సైతం కార్యక్రమం ద్వారా వచ్చిన విరాళాలతో 22 సెంట్ల స్థలం కొని దానిలో 12 గదులతో భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు,గదుల నిర్మాణం పూర్తి కావడానికి దాతల సహకారం కావాలని అడుగగా నే డాక్టర్ జయక్రిష్ణ తనవంతు సాయంగా ఈ రోజు డి. యస్‌పి చేతుల మీదుగా 1,80,000/- లను స్కూల్లో ఒక గది నిర్మాణానికి సాయంగా అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డియస్‌పి అరిటాకుల శ్రీనివాసరావు మాట్లా డుతూ శక్తి అంతామీలోనే ఉంది, మీరు ఏమైనా చేయగలరు, ఏదైనా సాధించగలరు. దీన్ని నమ్మండి. మీరు బలహీనులమని భావించి అధైర్య పడవద్దని బాగా చదువుకొని, ఈ స్కూలుకి, ఈ ఉరికి మంచి పేరు తీసుకు రావాలని అలాగే మీరు పెద్దయి ప్రయోజకులుగా మారిన తరువాత మీకు సమాజంలో ఉన్నత స్థాయిని కల్పించిన ఈ స్కూల్ని, మర్చిపోవద్దని, ఇటువంటి సమాజసేవా కార్యక్రమాలని చేపట్టి ఎందరికో ఆదర్శ ప్రాయంగా నిలిచిన శాంతి వర్ధన స్కూల్ సెక్రటరీ వీర బాబు ను అభినందిం చారు. సమాజ సేవ కార్యక్రమా లలో ఏ అవసరమైన తాను ఎప్పుడూ అందు బాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తానని డియస్‌పి అరిటాకుల శ్రీనివాసరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో దివిలి డాక్టర్ ఇంధన జయ క్రిష్ణ, గ్రామ పెద్దలు తుమ్మల బుల్లయ్య, అచ్చుతరామయ్య, స్కూల్ సిబ్బంది సత్యవేణి,వేణు గోపాలరావు, డి.యస్.పి.ఆఫీస్ సిబ్బంది సి. సి.శ్రీనివాసరావు, బాలాజీ, రాఘువ, రెడ్డి, సూరిబాబు పాల్గొన్నారు.

## బర్మాక్యాంప్ శ్రీనివాస్ నగర్‌లో పంద్రాగస్టు వేడుకలు



విశాఖపట్నం : విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం బర్మా క్యాంప్ 37 వ వార్డులో బర్మా క్యాంప్ శ్రీనివాస్ నగర్ 37 వ వార్డు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు 73 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి కార్యక్రమం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 37 వ వార్డు అధ్యక్షులు బొడ్డేటి నాగేశ్వరరావు ( నాగు ) విశాఖ సిటీ జనరల్ సెక్రటరీ బొడ్డేటి అనురాధ ఆధ్వర్యంలో జరిగింది. ఫ్లాగ్ ఉత్సవం అనంతరం జీవీఎంసీ స్కూల్ పిల్లలకు బస్ పాసులు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మహిళా ప్రెసిడెంట్ పి పద్మ బీసీ సెల్ అధ్యక్షులు పి గణేష్ పి గోపి బూత్ కన్వీనర్లు పి .అప్పారావు కాంత రాజు( బుజ్జి) సత్యనారాయణ రెడ్డి వి .అప్పారావు చీ . ఆర్. రెడ్డి రంజిత్ , గిరి , సాయి మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



విశాఖలో జరిగిన 73వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జర్నలిజం-సేవా రంగం నుంచి ఉత్తమ అవార్డు ను జిల్లా ఇంచార్జ్ మంత్రి మోపిదేవి వెంకటరమణ చేతుల మీదుగా అందుకుంటున్న జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి.. వైజాగ్ జర్నలిస్టల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు

## వైకాపా ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో జెండా పండుగ




విశాఖపట్నం : గురువారం స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని సీతమ్మధార లో గల విశాఖ ఉత్తర నియోజకవర్గ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు అద్వర్యం లో జెండా పండుగ జరిగింది.

ఈ సందర్భంగా మొదటగా వందేమాతరం జాతీయ గీతం ఆలపించి తరువాత కె కె రాజు చేతుల మీదుగా జెండా ఆవిష్కరించి సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా అందరికీ మిఠాయిలు పంచి స్వతంత్ర సమరయోధులు గురించి గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



అనకాపల్లి శాసన సభ్యుడు గుడివాడ అమర్‌నాథ్‌కు రక్షాబంధన్ కట్టి శుభాకాంక్షలు తెలుపుతున్న సోదరి సురేఖ

## దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్

- ఎందరో మహానుభావులు త్యాగాల వలనే స్వాతంత్ర్యం వచ్చింది
- అప్పన్న ఆశీస్సులతో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తాను
- చదువుతోపాటు వ్యక్తిత్వం కూడా పెంపొందించుకోవాలి
- కొన్ని సందర్భాల్లో మీడియా అతి చేస్తుంది
- మన అందరిదీ విద్య కులం
- పంద్రాగస్టు వేడుకల్లో మంత్రి అవంతి



మధురవాడ : మహా విశాఖ నాలుగో వార్డు పరిధి చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో 73 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి అవంతి ముందుగా జాతీయ జండాను ఆవిష్కరించి విద్యార్థు లను ఉద్దేశించి ప్రసంగించారు ఎందరో మహానుభావుల త్యాగఫలం వలనే మనకు స్వాతంత్ర్యం లభించిందని కొని యాడారు. చెడు వినకు చెడు చేయకు చెడు చూడకు అని మహాత్ముడు చెప్పిన మాటలను విద్యార్థులతో పంచుకున్నారు, తన కృషి వల్లనే మధురవాడ కి జూనియర్ కళాశాల వచ్చిందని అప్పన్న ఆశీస్సులతో త్వరలోనే ప్రభుత్వ డిగ్రీ కాలేజీ వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు, ప్రతిరోజు ఆటలు గంటపాటు యోగా చేయడంవల్ల విద్యార్థులు దృఢంగా తయారవుతారు అన్నారు, ప్రతి విద్యార్థి కలలు కన్న భవిష్యత్తును సాకారం చేసుకోవాలన్నారు, విద్యార్థుల తల్లులు కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అమ్మ ఒడి పథకం త్వరలోనే అమలు చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ చదువుతోపాటు వ్యక్తిత్వం కూడా పెంపొందించుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు, గతంలో కూడా హత్యలు అత్యాచారాలు జరిగాయని కానీ ఇప్పుడు మీడియా అతి చేసి వాటిని పదే పదే చూపించడం వల్ల విద్యార్థులు ప్రలోభాలకు లోనవుతున్నారని అటువంటి ప్రసారాలు తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంద ర్భంగా పూర్వ విద్యార్థులు సహాయంతో గత ఏడాది ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాలు మంత్రి అవంతి అందించారు కార్యక్రమంలో వైకాపా నగర అధ్యక్షుడు వంశీక ృష్ణ యాదవ్, జోనల్ కమిషనర్ బి రాము, హెడ్మాస్టర్ రాజబాబు, నాలుగైదు వార్డుల వైకాపా అధ్యక్షులు, పార్టీ శ్రేణులు, నాయకులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం జోనల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రంలో ఎంపికైన వార్డ్ వాలంటీర్లకు ఐడి కార్డులు పంపిణీ చేశారు.

## 500 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ



భీమునిపట్నం: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వై.యస్. ఆర్. విద్యార్థి విభాగం మరియు యువజన విభాగం ఆధ్వర్యంలో 500 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన కార్యక్రమాన్ని పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాసు ప్రారంభించారు. జెండా ను ఉదయం10 గంటలకు చిన్న బజార్ , కాలేజ్ రోడ్డు, సెయింటాన్స్ స్కూల్ రోడ్డు మీదుగా పెద్ద బజార్ బస్టాండు సమీపంలో గల వై.యస్.ఆర్. పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు భింగి హరి కిరణ్ రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్.ప్రభాకర్ నాయుడు, విద్యార్థి విభాగం భీమిలి ఇన్చార్జ్ కొయ్య. రామక్రిష్ణ, గుండాసు మధు నాయుడు శిల్లా వంశి రెడ్డి , కొంఖి వెంకటేష్ , నరేంద్ర, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## పోర్టు రికార్డులలో విశాఖ ఫస్ట్



విశాఖపట్నం : భారత 73 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ అధికారులు ఘనంగా నిర్వహించారు. అక్కయ్యపాలెం పోర్ట్ స్టేడియం లో పోర్ట్ డెప్యూటీ చైర్మన్ పి.ఎల్.హరనాథ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోర్ట్ సి ఐ ఎస్ ఎఫ్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సి ఐ ఎస్ ఎఫ్ సిబ్బంది సాహస కృత్యాలు ప్రదర్శించారు. అనంతరం పోర్ట్ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు డెప్యూటీ చైర్మన్ పి ఎల్. హరనాథ్ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డెప్యూటీ చైర్మన్ పోర్ట్ అధికారులు, ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు.

**పి.ఎల్.హరనాథ్, ఐ ఆర్ టి ఎస్ , డెప్యూటీ చైర్మన్. విపిటి.**

2019 ఆర్థిక సంవత్సరం మొదటి నాలుగు నెలల్లో విశాఖపట్నం పోర్టు ట్రస్టు దేశంలోని అన్ని మేజర్ పోర్టులలో మూడవ స్థానం లో నిలిచింది. గత ఏడాది ఇదే సమయానికి పోర్టు నాలుగవ స్థానంలో నిలిచింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జులై వరకూ నాలుగు నెలల్లో విశాఖపట్నం పోర్టు ట్రస్టు+ 23.70 మిలియన్ టన్నుల కార్గోను రవాణా చేసింది. ఇదే గత ఏడాది 21.52 మిలియన్ టన్నుల కార్గోను రవాణా చేసింది. గత ఏడాదితో పోల్చుకుంటే ఇది 2.18 మిలియన్ టన్నులు అధికం. అన్ని మేజర్ పోర్టుల సరుకు రవాణాతో పోల్చుకుంటే ఇది 10 శాతం ఎక్కువ వృద్దిని నమోదు చేసింది. విశాఖపట్నం పోర్టు ట్రస్టు సరుకు రావణాలో వృద్దిని సాధించడంలో ఇనుప ఖనిజం, పెల్లెట్స్, కుకింగ్ కోల్, పెట్రోలియం ఉత్పత్తులు, కంటైనర్ కార్గో వంటివి ప్రముఖ పాత్ర పోషించాయి.

**గడచిన రెండేళ్లలో విశాఖపట్నం పోర్టు ట్రస్టులో చేపట్టి ప్రధాన ప్రాజెక్టులు...**

ఇన్నర్ హార్బర్ లో పనామాక్స్ సమార్థ్యం కలిగిన మూడు బెర్తుల నిర్మాణం(వెస్ట్ క్యూ 7, వెస్ట్ క్యూ 8, ఈక్యూ 2 టూ 5 బెర్తులు) ఆయిల్ రిఫైనరీ 3 లో అదనపు ఆయిల్ హ్యాండ్లింగ్ సమార్థ్యం పెంపుతో పాటు ఆయిల్ రిఫైనరీ 1, ఆయిల్ రిఫైనరీ 2 బెర్తుల అభివృద్ది

**100 టి కెపాసిటీ కలిగిన హార్బర్ మొబైల్ క్రేన్ ఏర్పాటు ఆర్ఎఫ్ ఐడీ గేటు నిర్వహణ**

వీటితో పాటు విశాఖపట్నం పోర్టు ట్రస్టు అధునాతన మార్కెంటింగ్ వ్యూహాలను అమలు చేయడం కోసం వ్యాపార అభివృద్ది టీం ను ఏర్పాటు చేసుకుంది. కస్టమర్ లకు ఎండ్ టూ ఎండ్ లాజిస్టిక్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. తమిళనాడు ఎలక్రికల్ డిపార్ట్ మెంట్ తో ఎండ్ టూ ఎండ్ లాజిస్టిక్ సదుపాయాన్ని కల్పిస్తూ ఎంవోయూను విశాఖపట్నం పోర్టు ట్రస్టు చేసుకుంది. ఇందులో భాగంగా విశాఖపట్నం పోర్టు ట్రస్టు మైన్ ల వద్ద వ్యాగన్ లోడింగ్, కార్గో నిల్వ, షిప్పులలోకి లోడింగ్, రైల్వే వేగన్ ల ఏర్పాటు వంటి సదుపాయాలను నిర్వహిస్తుంది. ఇదే విధమైన లాజిస్టిక్ సదుపాయాలతో నేషనల్ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ తో నాగర్ నగర్ స్టీల్ ప్లాంట్ కు బొగ్గు రవాణా చేయడానికి ఒప్పందం కుదుర్చుకోనుంది. ఇందుకు సంబంధించిన చర్చలు తుది దశలో ఉన్నాయి.

విశాఖపట్నం పోర్టు ట్రస్టు కాలుష్య నివారణను తొలి ప్రాధాన్యతగా తీసుకుని కార్యాచరణను కొనసాగిస్తోంది. నగరానికి ఆనుకున్న ఉన్న పోర్టు కావడంతో కాలుష్య నివారణ , పర్యావరణ పరిరక్షణ కోసం అవసరమైన చర్యలను గత నాలుగైదేళ్లుగా నిరంతర ప్రక్రియగా చేపడుతోంది. బొగ్గు ఇనుము వంటి కార్గో హ్యాండ్లింగ్ ను పూర్తిగా యాంత్రీకరణ చేయడం కోసం పిపిపి మోడ్ లో 2 వేల కోట్ల రూపాయలు ఇప్పటి వరకూ ఖర్చు చేసింది నిల్వ కేంద్రాల చుట్టూ గ్రీన్ బెల్ట్ అభివృద్ది. మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తోంది.గత మూడేళ్లలో పచ్చ దనాన్ని పెంపొందించేందుకు 10.50 కోట్ల రూపాయలతో ఇప్పటి వరకూ 1 లక్షా 50 వేల మొక్కలను పెంచారు. 2 ఏళ్ల నిర్వహణతో కలిపి పోర్టు పరిసరాల్లో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ అటవీ శాఖతో కలిసి 2.30 కోట్ల రూపాయలతో 2 లక్షల మొక్కల సంరక్షణ కార్యక్రమాన్ని కనసాగిస్తున్నారు. 10 ఎంఎల్ డి నీటి శు ద్ధి ప్లాంట్ ద్వారా పోర్టు కు అవసరమైన నీటి అవసరాలను తీర్చుతున్నారు. పోర్టు పరిసర ప్రాంతాల్లో దుమ్ము ధూళీ ఎగరకుండా నిత్యం ఈ ప్లాంట్ ద్వారా శుద్ది చేసిన నీటిని రోడ్లపై చిలకరించి కాలుష్య నివారణ చర్యలను కొనసాగిస్తున్నారు. నిల్వ కేంద్రాల నుంచి దుమ్ము ధూళి నగరంపైకి ఎగర కుండా నిల్వ కేంద్రాల చుట్టూ 24 కోట్ల రూపాయలతో కాన్వేంట్ జంక్షన్ నుంచి హెచ్ 8 జంక్షన్ వరకూ 4.2 కిలోమీటర్ల వరకూ 11.5 మీటర్ల ఎత్తైన గోడను నిర్మించారు. 85 లక్షల వ్యయంతో ట్రక్ టైర్ వాషింగ్ సౌకర్యాన్ని కల్పించారు.బెర్త్ ల వద్ద లోడింగ్ అన్ లోడింగ్ జరుగుతున్న సమయంలో ధూళి ఎగర కుండా 85 లక్షల విలువైన రెండు ఫాగ్ కెనాన్స్ వినియోగిస్తున్నారు.రోడ్డుపై నున్న దుమ్మును ఊడవడానికి స్వీపింగ్ యంత్రాన్ని వినియోగంలోకి తీసుకు వచ్చారు. 2016లో సుమారుప 60 కోట్ల రూపాయలతో 10 ఎం డబ్ల్యూ సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం..190 కేవీ రూఫ్ టాప్ సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు . దీని ద్వారా ఉత్పత్తి అయ్యే 12 మిలియన్ యూనిట్ల విద్యుత్ లో 7.40 మిలియన్ యూనిట్ల విద్యుత్ ను పోర్టు తన సొంత అవసరాలకు వినియోగించుకోవ డమే కాకుండా మిగిలిన విద్యుత్ ను గ్రిడ్ కు అనుసంధానం చేసి తద్వారా ఆదాయాన్ని సైతం పొందుతోంది. సోలార్ విద్యుత్ ఉత్పత్తితో పోర్టు తనకు కావలసిన 100 శాతం విద్యుత్ ను వినియోగించుకుంటోంది. విశాఖపట్నం పోర్టు ట్రస్టు పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణకు చేసిన కృషికి గుర్తింపుగా.. దేశంలోని అన్ని మేజర్ పోర్టులలో రెండవ పరిశుద్ధ పోర్టుగా వరుసగా 2016-17, 2017-18 మరియు 2018-19 సంవత్సరాల్లో అవార్డులను పొందింది. 18వ యాన్యువల్ గ్రీన్ టెక్ పర్యావరణ అవార్డులలో 2018 కి గాను ప్లాటినం అవార్డును విశాఖపట్నం పోర్టు ట్రస్టు సొంతం చేసుకుంది. 19వ యాన్యువర్ గ్రీన్ టెక్ పర్యావరణ అవార్డు 2019 గాను గోల్డేన్ అవార్డును విశాఖపట్నం పోర్టు ట్రస్టు సొంతం చేసుకుంది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ఏపి గ్రీన్ టెక్ అవార్డ్ 2018లో పరిశ్రమల కేటగిరీలో విశాఖపట్నం పోర్టు మొధటి స్థానాన్ని కైవసం చేసుకుంది.

ASTROLOGY
శ్రీశ్రీ కాణిపాకం స్వామి జ్యోతిష్య/వాస్తు సమస్యలకు 25 సం॥రాలుగా సరైన పరిష్కారములు సూచిస్తున్నారు. అవసరమైన వారు పర్సనల్ అపాయింట్‌మెంట్ కొరకు ఈ ఫోన్ నెంబర్‌ను సంప్రదించవలెను.
9393110416

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

భీమునిపట్నం: గుర్తు తెలియని మృతదేహం దేహం లభ్యమయినట్లు భీమిలి పోలీసులు తెలిపారు. పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం స్థానిక నోవాటెల్ దగ్గర బీచ్ లో గుర్తు తెలియని మృతదేహం ఒడ్డున ఉన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. ఇటీవలే ఎవరైనా ఇంట్లో నుంచి వెళిపోయి తిరిగి ఇంటికి రాకపోయినవారు ఎవరైనా ఉంటే భీమిలి పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

## 'స్వాతి'లో ఘనంగా 73వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




విశాఖపట్నం: స్వాతంత్ర్య దినోత్సవం ప్రతి భారతీయుడు గర్వించదగ్గ రోజు. మనమందరం కుల, మత, వర్ణ మరియు వర్గాల బేధం లేకుండా ఒకే మాట, బాటగా జాతీయ భావంతో పండుగుగా జరుపుకోవలసిన అవసరం వుందని స్వాతి ప్రమోటర్స్ ఛైర్మన్ మేడపాటి స్వాతి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్వాతి ప్రమోటర్స్ ప్రధాన కార్యాలయం, బాలయ్యశాస్త్రి లేఅవుట్ నందు ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగా మనకు స్వాతంత్ర్యం లభించిందని, ఈ సందర్భంగా వారందరిని మనం ఒకసారి స్మరించుకోవలసిన అవసరం వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వాతి ప్రమోటర్స్ ఎండి.రమేష్‌రెడ్డి, ఇడి సురేష్, డైరెక్టర్ జి.రామారావు, ఎంఎస్ఎన్.రాజు, ఎంబిఎన్.సత్య నారాయణ, సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరంలో ఘనంగా 73వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై సత్యదేవుని సన్నిధిలో 73వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళ్యాణ వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఈ జెండా వందనము కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది,వ్రత పురోహితులు ,ఏపియస్పీ సిబ్బంది, హోమ్ గార్డులు,ప్రయివేటు సెక్యూరిటీ సిబ్బంది,దేవస్థానం హైస్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బానిసత్వానికి విముక్తి కలిగినరోజే ఆగస్టు 15 శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి

రావులపాలెం : వందల ఏళ్ళ బానిసత్వం నుంచి విముక్తి కలిగిన రోజు ఆగస్టు 15 అని, నాటి త్యాగధనుల పోరాట ప్రతిమకు నిలువటద్దమే నేడు మనం సమాజంలో స్వతంత్ర ప్రతిపత్తి కలిగి జీవిస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక వైఎస్సార్సీపి కార్యాలయం, బాలుర ఉన్నత పాఠశాలల్లో జరిగిన 73 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ మన పెద్దలు ఎంతో కష్టపడి, చమటోడ్చి, రక్తాన్ని ఏరులై పారించి, జైలు ఊచలు లెక్కించి, ఎంతో మంది ప్రాణాలు అర్పించి సంపాదించిన స్వాతంత్ర్యాన్ని మనం అదే స్ఫూర్తితో మన దేశాన్ని ముందుకు తీసుకెళ్ళాలని, నేటియువత గత చరిత్రను నెమరు వేసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని, ఎందరో త్యాగధనుల కృషిఫలితమే ఈ స్వాతంత్ర్య దినోత్సవమని, సమాజంలో రుగ్మతలను రూపు మాపాలంటే ప్రతిఒక్కరూ విద్యావంతులై జాతీయనాయకుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అర్హులకు అందించడానికి వార్డు వాలంటీర్ల వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసింది : ఆర్డీవో ఎస్.మల్లిబాబు



పెద్దాపురం : ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అర్హులకు అందించడానికి వార్డు వాలంటీర్ల వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని పెద్దాపురం మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి మరియు ఆర్డీవో ఎస్.మల్లిబాబు అన్నారు. గురువారం స్థానిక మరిడమ్మ అమ్మవారి కళ్యాణ మండపంలో 28 వార్డులకు ఎంపికైన వార్డు వాలంటరీ ప్రారంభోత్సవం మరియు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ జి.శేఖర్ అధ్యక్షతన జరిగింది. ముందుగా వార్డు వాలంటీర్లుగా ఎంపికైన వారికి జిల్లా కలెక్టర్ తరుపున ఆర్డీవో శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ సందర్భంగా వాలంటీర్లను ఉద్దేశించి ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు సకాలంలో అందించడానికి వాలంటీర్లు ఉద్యోగస్తులకు ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరిస్తారని తెలిపారు. పాత వ్యవస్థలో చిన్న చిన్న సమస్యల వలన లబ్దిదారు లకు సంక్షేమ పథకాలు అందించడంలో సమస్యలు కలిగినందున ప్రభుత్వం దీనిని గుర్తించి వాలంటరీ కొత్త వ్యవస్థను అమలు చేసిందని తెలిపారు.అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ప్రసంగాన్ని టీవీల ద్వారా ప్రదర్శించడం జరిగింది. అనంతరం వార్డు వాలంటీర్లకు గుర్తింపు కార్డులను కమిషనర్ తో కలిసి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఎన్.నాగేశ్వరరావు,టిపిఓ పి.ఉమా మహేశ్వరరావు,టిపిఎస్ శేషగిరి,మున్సిపల్ సిబ్బంది, ఎంపికైన వార్డు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## లింగ్విస్టిక్స్‌లో చల్లా క్రిష్ణవీర్ అభిషేక్‌కు డాక్టరేట్



ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం లింగ్విస్టిక్స్ విభాగం పరిశోధక విద్యార్థి చల్లా క్రిష్ణవీర్ అభిషేక్‌కు డాక్టరేట్ లభించింది. ఆచార్య సి.ఆర్.ఎస్ శర్మ, ఆచార్య ఎల్.మంజుల డేవిడ్‌సన్‌ల సంయుక్త పర్యవేక్షణలో ' ది కాన్సెప్ట్ ఆఫ్ ఎమోషనల్ లాంగ్వేజ్- ఏ థిరిటికల్ ఫ్రేమ్‌వర్క్' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో చల్లా క్రిష్ణవీర్ అభి షేక్‌కు డాక్టరేట్ ఉత్తర్వులను అందజేసి అభినందించారు. ఎమోషనల్ లాంగ్వేజ్ విధానంలో విద్యార్థులు సులభంగా నూతన భాషలను అభ్యశించే విధానాలను అభివృద్ధి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## యానాంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





యానాం : కేంద్ర పాలిత ప్రాంతమైన యానాంలో 73వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు స్థానిక జియంసి బాలయోగి క్రీడా మైదానంలో ప్రభుత్వం వెరపాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణా రావు ముఖ్య అతిథిగాపాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై పోలీసులు నుండి గౌరవ వందనం స్వీకరించారు. అదేవిధంగా మంత్రి మల్లాడి తో పాటు పరిపాలన ఆధికారి శివ రాజ్ మీన, ఎస్పి రచనా సింగ్ లు సాంతి కపోతాలు, త్రివర్ణ బేలూన్స్ ను ఆకాశంలోకి ఎగర వేసారు అనంతరం పోలీసులు,వివిధ ధళాలనుండి గౌరవ వందనం స్వీకరించారు. పలు ప్రభుత్వ శాఖ ల అభివృద్ధి శకతాలు ప్రదర్శించారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు ఈ కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల్లో వృత్తిపరంగా సర్వీస్ అందించిన పలువురికి జ్ఞాపికలు అందజేశారు. పోలీసులకు విద్యార్థిని విద్యార్థులకు స్వాతంత్ర సమరయోధులు కుటుంబాలకు కు జ్ఞాపికలు అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి కాళే సాయినాథ్, మున్సిపల్ కమిషనర్ గౌరీ సరోజ, డిప్యూటీ తాసిల్దారు సత్యనారాయణ, సీఐ భత్సులం ఎస్సైలతో పాటు ప్రముఖ నాయకులు గిడ్ల చందర్రావు, పెండెం సూర్య ప్రకాష్, మట్టపర్తి సుబ్బారావు,ఎర్రా సుబ్రహ్మణ్యేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆనాటి మహాత్ముల త్యాగఫలమే ఈనాటి స్వాతంత్ర్యం : ఎమ్మెల్యే అధీప్‌రాజ్



సబ్బవరం : మండల కేంద్రంలో మండల పరిషత్ ఆవరణలో గురువారం స్వాతంత్ర్యం వేడుకలు ఘనంగా జరిగాయి. అలాగే తహశీల్థార్ కార్యాలయంలో కూడా ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్ పాల్గొని ఎండిఓ రమేష్ నాయుడు, ఆధ్వర్యంలో జెండి ఎగురువేసారు. ఈ సందర్భంగా అధీప్‌రాజ్ మాట్లాడుతూ ఆనాడు మహాత్ముల త్యాగ ఫలమే ఈనాటి మన స్వాతంత్ర్యమన్నారు. నేడు 73వ సాతంంత్ర్య వేడుకలు జరుపు కుంటున్నామన్నారు. ఆనాడు గాంధీ మహాత్ముడు ఎన్నో కష్టాలకు నష్టాలను అధిగమించి స్వాతంత్ర్యం వచ్చే వరకు పాటు పడ్డారన్నారు. మండల పరిషత్ ఆవరణలో ఉన్న మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపిడిఓ రమేష్‌నాయుడు, షేక్ బాబూరావు, రమణ మాష్టారు. వైసిపి నాయకులు బిసి సెల్ అధ్య క్షులు కొటాన రాము, తుంపాల అప్పారావు, వనం అచ్చెం నాయుడు, సబ్బవరపు ముత్యాలనాయుడు, సబ్బవరపు నారాయణమూర్తి, మండల సముద్రం, ధనిమిరెడ్డి శ్రీను, కర్రి బాబు, కొటాన కోటయ్య, గొర్లె ఉమామహేశ్వరరావు, గొర్లె అచ్చెం నాయుడు, వడ్డాది అప్పలరాజు, మోపాడ అప్పారావు, కాపు శెట్టి శేషు, చినబాబురాజు, శరగడం రాము, బొడ్డేడ మహాలక్ష్మి నాయుడు, టి.శేఖర్, సబ్బవరపు సత్యనారాయణ (బుజ్జి) వైసిపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్సార్ బంగ్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం: రాజ్యసభ సభ్యులు టి.సుబ్బరామిరెడ్డి క్యాంపు కార్యాలయంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టి.సుబ్బరామిరెడ్డి సేవాపీఠం ప్రధాన పాలనాధికారి డి.వరదారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. అటువంటి మహనీయుల ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ దేశభక్తితో మెలగాలన్నారు. టి.సుబ్బరామిరెడ్డి సేవాపీఠం ద్వారా అందిస్తున్న సామాజిక సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్సార్ కార్యదర్శి ఎస్.కె.భాషా, ప్రతినిధి పురుషోత్తమ రావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువత దేశానికి వెన్నెముక

- జమ్ము-కశ్మీర్‌ను భారతదేశంలో కలపడం చారిత్రాత్మకం
- కిడ్స్ గార్డెన్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎం.సాయిలక్ష్మి



విశాఖపట్నం : మన దేశంలో కాశ్మీర్‌ను అంతర్భాగంగా ప్రకటిస్తూ జమ్ము- కశ్మీర్‌లో ఈ సంవత్సరం 73వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం ప్రత్యేకత ఏమిటంటే ఎన్నో ఏళ్లనుంచి పాక్ ఆక్రమిత భూభాగంలో ఉండే జమ్ము-కశ్మీర్‌ను భారతదేశంతో కలుపుతూ స్వతంత్ర భారతంగా ప్రకటించి లాల్‌చౌక్‌లో జెండా వందనం చేయడం ఎంతో ఆనంద దాయకమైన విషయమని కిడ్స్ గార్డెన్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎం.సాయిలక్ష్మి తెలిపారు. గురువారం స్థానిక ఉషోదయ జంక్షన్‌లోగల పాఠశాలలో జరిగిన ఉత్సవంలో పాల్గొన్నారు. సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి, ఎస్‌టి సెల్ ఎస్ఐ రత్నాకర్ మాట్లాడుతూ భారతదేశంలో విద్యార్థులు ఉన్నత చదువులు సాధించి దేశానికి మంచిపేరు తెచ్చిపెట్టాలని, పురుషులతో సమానంగా ఎదిగాలని హితవు పలికారు. నేటితరంలో చాలా మంది విద్యార్థులు అంతర్జాలాన్ని విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకే గాని మరే విధంగా ఉపయోగించి యువత చెడుదారిన పట్టరాదని హితవు పలికారు. ఈ వేడుకలలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## చోంపిలో ఘనంగా రక్షాబంధన్



అరుకులోయ : బంధం అంటే జన్మ, జన్మల బంధం ఎవ్వడు విడదీయ లేని బంధం ఆ బంధాన్ని విడదీసే హక్కు ఈ లోకంలో ఎవ్వరికి సాధ్యం కాదు అంటూ అరకు లోయ మండలం చోంపి గ్రామంలో ఒక చిన్నారి చిట్టి తల్లి పుట్టి రెండు నెలలు నడుస్తున్న తన చిట్టి తమ్ముడుని ఎంతో ప్రేమతో ఎంతో ఆప్యాయతతో అను రాగంతో అక్క, తమ్ముల బంధం కల కాలం సుఖ సంతోషాలతో కలసి ఉండాలని రాఖీ కట్టి ఘనంగా రాఖీ పండుగ సంబరాలు చేసింది.

# ముప్పన్నెల జెండా రెపరెపలు..





గాజువాక: పారిశ్రామికప్రాంతంలో వాడవాడలలో ముప్పన్నెల జెండా రెపరెపలు. ఒక ప్రక్క రాఖీ పండుగ....మరోప్రక్క జెండాపండుగతో సందడి నెలకొంది. ప్రాంతాలకు, పార్టీలకు, వర్గాలకు అతీతంగా చిన్నా,పెద్ద తారతమ్యం లేకుండా ఒకే జెండా నినాదంతో పురవీధులన్నీ మారుమ్రోగాయి. అడుగడుగున జాతీయ పథాకానికి వందనాలతో దేశభక్తి ఉప్పొంగింది.... స్వాతంత్ర్యదినోత్సవం వేడుకలతో భారీ ర్యాలీలలో ప్రతీ ప్రాంతం సందడే....సందడి.....స్వాతంత్ర్యం వచ్చి నేటికి 73వసంతాలు కావస్తున్న సంధర్భంగా ఘనంగా జెండా పండుగను, స్వాతంత్ర్యదినోత్సవం వేడుకను అత్యంత దేశ భక్తితో జెండాకు వందనం సమర్పించారు. ప్రభుత్వ, ప్రవేటు, కార్యాలయల యాలలో, పోలీస్‌స్టేషన్లు పాఠశాలలు, పరిశ్రమలతో పాటు రాజకీయాలకు అతీతంగా పార్టీకార్యాలయాలలో 73వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయపథాకాన్ని ఎగురవేసి వందనాలు సమర్పించారు. భారతమాతాకు జై అంటూ నినాదాలు చేసారు. ముస్లీం, హిందూ, మైనార్టీ అని తేడాలేకుండా, విద్యార్థులు, గృహిణిలు, యువత అన్నివర్గాలవారు మిఠాయిలను పంచుకొని, స్వాతంత్ర్య శుభాకాంక్షలను తెలుపుకుంటూ భారతమాతకు వందనం చేస్తూ దేశభక్తిని చాటుకున్నారు. భారతదేశాన్ని చిన్నా బిన్నం చేసిన బ్రిటీష్ వారిని తరిమి కొట్టి ఎందరో దేశభక్తులు ప్రాణత్యాగాలు చేసి స్వాతంత్ర్యం తెచ్చారని, వారిని దేశం ఎన్నటికీ మరువవదని, వారి సేవలను కొనియాడారు. వారి అడుగుజాడలలో మనమందరం నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, పోలీస్ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత, గృహిణిలు, పలురాజకీయపార్టీల నాయకులు, కార్యకర్తలు, పిల్లలు, పెద్దలు పాల్గొన్నారు.

**జోన్-5కార్యాలయంలో**......గాజువాక జీవీయంసీ జోన్-5 కార్యాలయంలో 73వ స్వాతంత్ర్యం దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పథాకాన్నిఎగురవేసి వందనం సమర్పించారు. భారతమాతకు జై అంటూ నినాదాలు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక ఎమ్మెల్యే టి.నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఎందరో దేశభక్తుల త్యాగధనుల ప్రతిఫలమే స్వాతంత్ర్యంఅని అన్నారు. అందరూ ఐకమత్యంతో మెలగాలని, ఒకరినొకరు సొదరబావంతో ఉండాలని, ఎటువంటి విపత్తినైన ఎదుర్కోని దేశానికి వెన్నుదన్నుగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోన్-5జెడ్సీ శ్రీధర్ పలువిభాగాలకు చెందినఅ ధికారులు, వైకాపానాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు. వెంకన్నపాలెం ప్రభుత్వ పాఠశాలలో......73వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే టి.నాగిరెడ్డి పాల్గొని జెండావందనం చేసారు. స్వాతంత్ర్యంకోసం ప్రాణత్యాగం చేసిన దేశభక్తుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,మొల్లిచిన్న ధర్మాల శ్రీను, గొందేశి మహేశ్వరరెడ్డి, పేర్లనూకరాజు తదితరులు పాల్గొన్నారు. గాజువాకపోలీస్‌స్టేషన్.....సి.ఐ. సూరినాయుడు ఆధ్వర్యంలో 73వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పథాకాన్ని ఆవిష్కరించి,వందనం సమర్పించారు. దేశభక్తుల త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

64వ వార్డులో.... జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 73వ స్వాతంత్ర్యం దినోత్సవ ఘనంగా నిర్వహించారు. జాతీయపథాకాన్ని ఆవిష్కరించి వందనం చేసారు. దేశంకోసం ప్రాణత్యాగం చేసిన నాయకులు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యయుడు అరుణ్‌కుమార్, మాజీ కార్పోరేటర్ పల్లాశ్రీనివాసరావు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. గుల్లలపాలెంప్రభుత్వపాఠశాల, ములగాడ మండల కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్యందినోత్సవ వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే పి.గణబాబు పాల్గొని జెండాఆవిష్కరణ చేసారు. వందనం సమర్పించారు. దేశకోసం ప్రాణత్యాగం చేసిన దేశభక్తుల త్యాగాలను దేశం ఎన్నటికీ మరువదని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ రమామణి సిబ్బంది, పాఠశాల ఉపాద్యాయులు, విధ్యార్థులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వరంగ పరిశ్రమలలో**....హెచ్‌పిసియల్, షిప్‌యార్డు, స్టీల్‌ప్లాంట్, కోరమండల్, బిహెచ్‌పివి తదితర ప్రభుత్వ రంగ పరిశ్రమలలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కంపినీ ప్రాంగణంలో నిర్వహించిన ఈ వేడుకలలో సంస్థ ఉన్నతాధికారులు జెండా ఎగురవేసి వందనం చేసారు. సి.ఐఎస్ఎఫ్ విభాగం చేసిన గౌరవందనం స్వీకరించారు. ఈ కార్యక్రామానికి సంస్థ ఉద్యోగులు, సిబ్బంది తదితరలు పాల్గొన్నారు. మల్కాపురం శ్రీహరిపురం తదితర ప్రాంతాలలో పి.వి.ఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్రందినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాపురం సి.ఐ.ఉదయ్‌కుమార్, ట్రస్టు చైర్మన్ పి.వి.సురేష్‌లు పాల్గొని జాతీయ పథకాన్ని ఎగురవేసి జెండా వందనం చేసారు. దేశభక్తుల త్యాగాలను, సేవలను కొనియాడారు. వారి అడుగుజాడలలో నడవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాపురం ఎస్సై మహాలక్ష్మి, వైకాపా జిల్లా ట్రేడ్‌యూనియన్‌నాయకులు రాయపురెడ్డి అనిల్‌కుమార్, ట్రస్టుసభ్యులు, స్థానికులు తదితరులుపాల్గొన్నారు.

**ప్రకాష్‌నగర్ కాంగ్రేష్ కార్యాలయంలో.....**

73స్వాతంత్ర్యందినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయపథాకాన్ని ఎగురవేసి జెండా వందనాన్ని నిర్వహించారు. శాంతికి గుర్తుగా కపోతాలను ఎగురవేసారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిని స్మరించుకుంటూ, వారి చేసిన సేవలను కొనియాడారు. వారి అడుగుజాడలలో మనమందరం నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు కోటి, మరియాదాస్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# చోడవరంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

చోడవరం : మండలంలో 73వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. చోడవరం పట్టణంలోని మండల పరిషత్తు, తహసీల్దారు కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, గవర్నమెంట్ హైస్కూల్, బాలికోన్నత పాఠశాల, చోడవరం గ్రామ పంచాయతీ కార్యాలయం, దేవాదాయశాఖ ఆధ్వర్యంలో హార్డింజ్ రెస్ట్ హౌస్ గాంధీ విగ్రహం వద్ద, వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద, చోడవరం సామాజిక ఆరోగ్య కేంద్రాలలోని స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలలో స్థానిక శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ పాల్గొని జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్యం కోసం పోరాడిన దేశనాయకుల జీవిత విశేషాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహ సీల్దారు రవికుమార్, డి.టి.ఎం.రాజా, ఎం.పీ.డీవో. దుర్గా శామ్ సుందర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఐ.విజయబాబు,ఎంఈవో పి.అచ్చుతరావు, చోడవరం సిహెచ్.సి సూపరెంటెండెంట్ మహేష్, డాక్టర్ వైదేహి, గైనకాలజిస్ట్ సత్య స్రవంతి, దేవాదాయశాఖ ఈవో యస్.వి.వి.సత్యనారాయణమూర్తి, వాసవి క్లబ్ సభ్యులు కలగర్ల శేషగిరిరావు, ఎస్.వి.మధు, వై.సిపి నాయకులు జయదేవ్, మండల అధ్యక్షులు పల్లా నరసింగరావు, టౌన్ అధ్యక్షులు పుల్లేటి వెంకటరావు, జిల్లా కార్యదర్శి ఏడువాక సత్యారావు,శ్రీకాంత్, జ్యోతుల రమేష్, బొడ్డు శ్రీరామమూర్తి, మూడెడ్ల శంకర్‌రావు, పినబోయిన అప్పారావు యాదవ్, దొండా రాంబాబు,మహిళా విభాగం అధ్యక్షురాలు అల్లాడ భవాని, బి.శ్యామల, ఓరుగంటి నెహ్రూ, సూరిశెట్టి నాగదుర్గ గోవింద,శరగడం నాగేష్, శరగడం రామకృష్ణ, దాడి వుంకట అప్పారావు, తనకళ్ళ దేముళ్ళు తదితరులు పాల్గొన్నారు. ఫారెస్ట్ కార్యాలయం వద్ద చోడవరం రేంజ్ అధికారి రామ్ నరేష్ బిర్లంగి ఆధ్వర్యంలోను, చోడవరం పోలీస్ స్టేషన్ వద్ద ఎస్.ఐ, డి.లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎస్.ఐ, ఎస్.ఎ.మునాఫ్, మహిళా ఎస్.ఐ, టి.దివ్య, రిటైర్డు మిలటరీ అధికారి సత్య నారాయణ, పోలీస్ సిబ్బంది, పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పతాకావిష్కరణ అనంతరం మాట్లాడుతున్న చోడవరం కోర్టు సీనియర్ సివిల్ జడ్జి పి.ఆర్.రాజీవ్.



షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో జాతీయపతాకం ఆవిష్కరిస్తున్న ఎండి కె.ఆర్.విక్టర్‌రాజు

**గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో**.....గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో ఫ్యాక్టరీ ఎం.డి, కె.ఆర్.విక్టర్ రాజు పాల్గొని జాతీయపతాకం ఎగురవేశారు. అనంతరం ఫ్యాక్టరీ అధికారులు, కార్మికులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఫ్యాక్టరీ అధికారులతో పాటు కార్మిక యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు, కె.బాష్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

భీమునిపట్నం: భీమిలి మున్సిపల్ మాజీ కౌన్సిలర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చురకల రమణ జెండా ఆవిష్కరణ చేసారు. ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు ముఖ్య అతిధిగా హాజరయ్యారు టి.డి.పి అధ్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ సుమారుగా 200 సంవత్సరాలు భారతదేశం బ్రిటిష్ వారి చెరలో ఉండి, మనదేశ సంపదను దోచుకోవడమే కాకుండా భారతీయుల్ని బానిసలుగా చేసి హింసించే వారని గంటా నూకరాజు తెలియజేశారు. ప్రస్తుతం యువత చెడుదారి పడుతోందని, ముందుకి, మత్తు పానీయాలకు బానిసలు అవుతున్నారని వీటన్నిటికీ దూరంగా ఉండి తల్లిదండ్రులకు, దేశానికి మంచిపేరు తెచ్చేవిధంగా ఉండాలని గంటా నూకరాజు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్ర, గాడు సన్యాసినాయుడు, కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరావు, మారోజు సంజీవకుమార్, గిడుతూరి శ్రీనివాసరావు, కనకల అప్పలనాయుడు, అప్పికొండ నూకరాజు, మురళి, గూడుపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపురంలో 73వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



పెద్దాపురం : 73 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పెద్దాపురం పట్టణంలో ఘనంగా జరిగాయి. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఎస్.మల్లిబాబు కార్యాలయం ఏవో చిన్నారావుతో కలిసి మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి వందన స్వీకారం చేశారు.అలాగే పుర పాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ ప్రత్యేక అధికారి అయిన ఎస్.మల్లిబాబు కమిషనర్ జి.శేఖర్ తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ పార్కులో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పెద్దాపురం కోర్టు ఆవరణలో 7వ అదనపు జిల్లా జడ్జి ఆర్.జె విశ్వనాధం,సీనియర్ సివిల్ జడ్జి కె.రత్నకుమార్, అదనపు జేఎఫ్‌సి మేజిస్ట్రేట్ జోష్నాదేవి, న్యాయవాదులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ అరిటాకుల శ్రీనివాసరావు, పోలీసు స్టేషన్లో సిఐ వి.శ్రీనివాసరావు, ఎస్సై సురేష్, అలాగే తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.పద్మావతి, డిప్యూటీ తహశీల్దార్ కృష్ణారావు, ఆర్ఐ తేజలతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపిడిఓ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి ఆర్.వెంకటేశ్వరరావు, ఎంపిడిఓ రమణా రెడ్డి, ఈవోపీఆర్డీ హిమ మహేశ్వరిలతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పెద్దాపురం డివిజనల్ పౌర సంబంధాధికారి కార్యాలయంలో సి.హెచ్ రాంబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లోను, స్వచ్ఛంద సంస్థల్లోను, వ్యాపార సంస్థలలోను జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.

## భీమిలిలో మున్సిపల్ జోనల్ కార్యాలయంలో ఘనంగా 73వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



భీమునిపట్నం: 73వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు భీమిలి మున్సిపల్ జోనల్ కార్యాలయంలో కమిషనర్ సీహెచ్ గోవిందరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కమిషనర్ గోవిందరావు జెండాను అవిష్కరించారు. అనంతరం మున్సిపల్ హైస్కూల్ విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ సుమారుగా 200 సంవత్సరాలు భారతదేశం బ్రిటిష్ వారి చెరలో ఉండి, మనదేశ సంపదను దోచుకోవడమే కాకుండా భారతీయుల్ని బానిసలుగా చేసి హింసించే వారని. ఎందరో త్యాగ ధనులు, స్వతంత్ర సమరయోధులు కృషి ఫలితమే ఈరోజున మనం స్వాతంత్ర్యము సాదించుకొని ఈ వేడుకలు జరుపుకుంటు న్నామని అన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. అలాగే సానిటరీ విభాగంలో చక్కటి పనితీరును కనబరిచిన కార్మికులకు బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ విభాగ అధికారి అరుణవల్లి మరియు సానిటరీ ఇన్స్పెక్టర్ మహాలక్ష్మి నాయుడు ఇతర సిబ్బంది, మున్సిపల్ హైస్కూల్ హెచ్ఎం సింహాచలం, ఉపాధ్యాయులు రామకృష్ణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




73వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగరంలో పెదవాల్తేర్ రైతుబజార్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ ఆఫీసర్ పి.జగదీశ్వరరావు, సహాయకులు నరేష్, రైతు కమిటీ సభ్యులు పెంటయ్య, మాకిన ప్రసాద్, పెద్దసంఖ్యలో రైతులు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## అవంతీ ఇంజినీరింగ్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

భీమునిపట్నం : తగరపువలస అవంతీ ఇంజినీరింగ్ కళాశాలలో 73వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా ఆంధ్ర విశ్వవిద్యాలయం రెక్టర్ ప్రొఫెసర్ పి రాజేంద్ర ప్రసాద్ హాజరు అయ్యారు. ఈ సందర్భగా మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి నేను రావడం ఎంతో ఆనందం గా ఉన్నాదని, విద్యార్థులు నైపుణ్యంతో మెలగాలని దుర అలవాటులకు దూరంగా వుండాలని అన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.వి.ఎల్.ఎన్. గణేష్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులే రేపటి పౌరులు కాబట్టి మంచి లక్షణాలు అలవర్చు కోవాలని దేశాన్ని మంచి మార్గం నడపాలని, విద్యార్థులు ప్రస్తుత కాలం లో దేశాన్ని వివిధ రకాలయిన రంగాల్లో ముందంజలో ఉంచాలని అన్నారు. అనంతరం ఆంధ్రవిశ్వవిద్యాలయం రెక్టర్ ప్రొఫెసర్ పి రాజేంద్ర ప్రసాద్ ని సన్మానించారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్స్ డాక్టర్ చంద్రశేఖర్, ఎస్.వి. రాఘవరావు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనంతగిరిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

అనంతగిరి : మండల కేంద్రము మండల తహసీల్దార్ కార్యాలయం లో 73వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగినవి. ఈ కార్యక్రమంలో అనంతగిరి తహసీల్దార్ వెంకట వరప్రసాద్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. తదుపరి జెండా వందనం స్వీకరించారు. మన దేశంనకు స్వాతంత్ర్యం ఎలా వచ్చింది తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి డెప్యూటీ తహశీల్దార్ మురళీధర్ సీనియర్ అసిస్టెంట్ కృష్ణారావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు. అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎమ్పిడీఓ ఏవివి కుమార్ జెండా ఆవిష్కరణ జరిగింది. బాలికల పాఠశాల 2, లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఈఓ వెంకట్రావు ఏటిడబ్ల్యూ సూర్యనారాయణ పాల్గొన్నారు. కొత్తవలస బాలుర పాఠశాలలో జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంచరపాలెం పోలీస్ స్టేషన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కంచరపాలెం : ఐటిఐ కూడలి వద్ద నున్న కంచరపాలెం పోలీస్ స్టేషన్ లో 73 వ స్వాతంత్రియ వేడుకలు గురువారం ఘనంగా నిర హించారు. ఈ మేరకు స్టేషన్ సి.ఐ కృష్ణ రావు స్టేషన్ ఆవరణలో జాతీయ జండా ఆవిష్కరించి తివర్ణ పతాకానికి వందనం చేశారు. సమీప పాఠశాల విద్యార్థులు జాతీయ గీతం ఆలపించారు. కార్యక్రమంలో స్టేషన్ ఎస్ఐ లు అప్పలనాయుడు, సిబ్బంది పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

**జెండా ఆవిష్కరణ జరిపి జెండా వందనం స్వీకరిస్తున్న మండల తహసీల్దార్ వెంకట వరప్రసాద్**



అనంతగిరి : మండలంలో వివిధ శాఖలలో పనిచేయుచున్న ఉద్యోగస్తులకు ప్రశంసా పత్రాలు అందజేశారు అనంతగిరి గృహ నిర్మాణ శాఖ లో పనిచేయు చున్న వర్క్ ఇన్స్పెక్టర్ పని చేయుచున్న నాగేశ్వరరావు ఆయన పనిబాగా చేసి మండలంలో మారుమూల గ్రామాల్లోకి వెల్లి గృహాలు కట్టించి లబ్ధిదారులకు అన్ని విధాలా సలహాలు ఇచ్చి ఇండ్లుకట్టించినందుకుగాను పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టుఅధికారి డికె బాలాజీ, ప్రశంసా పత్రం అందజేశారు. అలాగే పంచాయతీ రాజ్ ఏఈఈ మాణిక్యం నకు, చిలకల గెడ్డ పంచాయతీ కార్యదర్శి, వరలక్ష్మికు అనంతగిరి, మండల సర్వేయర్ శ్రీనివాసరావుకు, ప్రతిభ కనబరిచినందుకు గాను విశాఖపట్నం జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ ప్రశంసా పత్రం అందజేశారు.

## వనిత వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు



కంచరపాలెం : జీవీఎంసీ 41వ వార్డు పరిధి 104 కూడలి వద్ద నున్న ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో 3 స్టార్ వనిత వాకర్స క్లబ్ ఆధ్వర్యంలో స్వతంత్ర వేడుకలు గురువారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హజరైన టీడీపి వార్డు అద్యక్షుడు పెంటకోట త్రినాథ్ రావు తివర్ణ పతాకాన్ని అవిష్కరించి వందనం చేశారు. చిన్నారులు జాతీయ గీతం ఆలపించారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఎస్.సూర్యారావు, గవర్నర్ పి.అర్జున్, ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు, పీ. సుకుమార్, ఎం.గోవింద్, పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొని పెంటకోట త్రినాథ్‌రావుని సన్మానించారు.

## ఎయిర్‌పోర్ట్ స్టేషన్‌లో స్వాతంత్ర్య వేడుకలు



కంచరపాలెం : ఆర్అండ్‌బి కూడలి వద్ద నున్న ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్ లో 73వ స్వాతంత్ర్య వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు స్టేషన్ సిఐ జె.మురళీ స్టేషన్ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించి తివర్ణ పతాకానికి వందనం చేశారు. సమీప పాఠశాల విద్యా ర్థులు జాతీయ గీతం ఆలపించారు. కార్యక్రమంలో స్టేషన్ ఎస్ఐలు సునీత, ఎయిర్ పోర్ట్ క్రైం ఎస్ఐ మన్మథరావు, సిబ్బంది పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

## ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఉద్యోగుల అంకిత భావం, క్రమశిక్షణ దేశానికి అవసరమన్న ప్రాంతీయ సంచాలకులు**



విశాఖపట్నం : ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) ప్రాంతీయ కేంద్రంలో 73వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రాంతీయ సంచాలకులు డా.ఎస్.రాజారావు జాతీయ జెండా ఎగురవేసి ఉద్యోగులనుద్దేశించి ప్రసంగించారు. ఎందరో మహానుభావులు, దేశభక్తి పరుల త్యాగాల ఫలితంగా దక్కించుకున్న దేశ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవాల్సిన భాద్యత అందరి పైనా ఉందని, ముఖ్యంగా ఉద్యోగులు తమ తమ బాధ్యతలను తమ చుట్టూ ఉన్న ప్రజల అవసరా లకు అనుగుణంగా అంకిత భావంతో నెరవేర్చి నప్పుడే ఆ త్యాగధనులకు నివాళి అర్పించిన వారమవుతామని అన్నారు. ఉద్యోగులందరూ క్రమశిక్షణతో పనిచేసినప్పుడే ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం నిర్దేశించిన పథకాలు సక్రమంగా చేరతాయని, దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు. ఈ కార్య క్రమంలో సహాయ ప్రాంతీయ సంచాలకులు డా. గోనిపాటి ధర్మారావు, ఇతర ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొని వేడుకల్ని జయప్రదం చేశారు.

## రాక్షసత్వం విడనాడినప్పుడే మనకు నిజమైన స్వాతంత్ర్యం సిద్ధించినట్టే బీసీ సెల్ అధ్యక్షులు కొటాన రాము



సబ్బవరం : రాక్షతత్వం విడనాడి నప్పుడే మనకు నిజమైన స్వాతంత్ర్యం సిద్ధించినట్టేనని విశాఖ బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఉన్న దుర్గమాంబ సహకార బ్యాంకు ఆవరణలో జాతీయ పతాకావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము గురువారం ఉదయం పాల్గొని పతాకావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా కొటాన రాము మాట్లాడుతూ ఎందరో త్యాగాలు చేస్తే గాని మనకు స్వాతంత్ర్యం వచ్చి నట్టన్నారు. నేడు మన దేశంలో రాక్ష తత్వం, పైశాచికత్వం పెరిగిపోయాయని అన్నారు. చిన్నారులపై దాడులు, రేపులు వంటివి జరుగకుండా చూడాలని ప్రజలను కోరారు. ప్రజలు దుర్మార్గాన్ని విడనాడి మానవత్వాన్ని నేర్చుకోవాలని హితవు పలికారు. సమాజం స్త్రీలు గౌరవ ప్రదంగా పూజించినప్పుడే మనకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టన్నారు. బ్రిటిష్ వారి నుండి గాంధీ మహాత్ముడు స్వాతంత్ర్యం తెచ్చినా తోటి మాన వుల పట్ల ప్రేమానురాగాలు కరువయ్యాయన్నారు.

ఈ కార్యక్రమంలో మోపాడ అప్పా రావు, తుంపాల అప్పారావు, బొడ్డేడ మహాలక్ష్మి నాయుడు, కో-ఆపరేటివ్ డైరెక్టర్ ఎస్ నాగభూషణం, టి శేఖర్, గొంప రమణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూఫ్రెండ్స్ అసోసియేషన్ గాంధీనగర్ 11వవార్డులో జెండా ఆవిష్కరణ



న్యూఫ్రెండ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గౌ॥ చొక్కాకుల వెంకటరావు, స్వరూప్ సమక్షంలో జాతీయ పతాకం ఎగురవేసి వందనం తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్స్ ఆదినారాయణ, రమేష్, ప్రసాద్, గణేష్, హరిబాబు, ప్రేమ్, కనక, చంటి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ స్థానంలో నిలిచిన అభివృద్ధి శకటం




యానాం నియోజకవర్గంలో ప్రభుత్వం నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పలు శాఖల అభివృద్ధి శకటాలను ప్రదర్శించించారు. అంబేద్కర్ విజ్ఞాన భవన్ నమూనా శకటం, విద్యా శాఖ చంద్రాయన్ టు శకటం, వ్యవసాయ శాఖ కృత్రిమ వరినాట్లు అభివృద్ధి శకటాలు ప్రదర్శించారు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించాయి.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన డిడి వి. మణిరాం



విశాఖపట్నం: సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు కార్యాలయంలో వి. మణిరాం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం డిపిఆర్ఓ వెంకటపతిరాజు గౌడ్, డివిజనల్ పిఆర్ఓ దశమంతరావు సాయిబాబా, ఎపిఆర్ఓ నత్తల రాజు, ఎవిఎస్ బి. కృష్ణారావు, సీనియర్ సహాయకులు వి. శ్రీనివాసరావు, పబ్లిసిటీ సహాయకులు కె. వెంకటరావు, కుమారస్వామి, టైపిస్టులు జి.పి. భారతి, ఇందిరాదేవి, పిడిఎస్ఎన్ మూర్తి, కన్నబాబు, ఖాదర్బాబా, బి. కృష్ణ, సత్య, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ హక్కులు పౌరులకు స్వేచ్ఛ నిచ్చాయి




విశాఖపట్నం: మానవ హక్కుల కౌన్సిల్, ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ఆర్టిస్టు (ఫా) ఆధ్వర్యంలో 73వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థల ప్రతినిధులు మంత్రి శ్యాంప్రసాద్, సన్ మూర్తి లు మాట్లాడుతూ స్వేచ్ఛగా జీవించేందుకు రాజ్యాంగం కల్పించిన హక్కులు ఈ దేశాన్ని అభివృద్ధి పథం లో నడిపిస్తున్నాయని తెలిపారు. అయితే ఇప్పటికీ కొన్నిచోట్ల హక్కులు హరించి వేయబడుతున్నాయని వాటి నుంచి మనం సమాజాన్ని పరిరక్షించుకోవాలని పిలుపు నిచ్చారు. సన్ మూర్తి మాట్లాడుతూ ఆర్టికల్ 370 రద్దు ద్వారా మన దేశం మరింత పటిష్టం అయిందన్నారు. అవినీతి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి వ్యక్తీ ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాబు రావు, ఎండి మదీనా, టి ఎన్ సత్యనారాయణ, ఉండవల్లి సుజాత మూర్తి, రవికుమార్, ఎల్ నారీమణి, పి శాంతికుమార్, సంతోష్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



రాఖీపూర్ణిమి సందర్భంగా 24వ వార్డు మహిళా అధ్యక్షురాలు బెహరా వెంకటరత్నం దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ రాఖీ కడుతున్న దృశ్యం

## నియోజకవర్గ సమస్యలను పరిష్కరిస్తా ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్



నాతవరం: నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను దఫదఫాలుగా పరిష్కరిస్తానని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ అన్నారు. గురువారం మండలంలోని పి.జగ్గంపేట, పికెగూడెం పంచాయతీల్లో ఆయన ఎమ్మెల్యే స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్థుల నుండి పలు సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలుకు కృషి చేస్తున్నానన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికై నియోజకవర్గం లోని ప్రతీ గ్రామంలో పర్యటించి అక్కడ సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమీలు, మండల పార్టీ అధ్యక్షులు శెట్టి నూకరాజు, నాయకులు పైల పోతురాజు, సునీల్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ బోదనలపై పాదయాత్ర




భీమునిపట్నం: స్థానిక ఎస్,వి.ఎల్.ఎన్.ఎస్. డిగ్రీ కళాశాల లో 73వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ప్రిన్సిపల్ గ్లోరి దయాకుమారి జాతీయపతాకాన్ని అవిష్కరించారు. అనంతరం జాతీయ సేవా పదకం ఆద్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల మహాత్మాగాంధీ బోదనలపై పాదయాత్ర కళాశాల ప్రాంగణం నుండి దత్త గ్రామం మైన గొల్లల తాళ్లవలస వరకూ గాంధీ సూక్తులు తో పరిసుభ్రత యొక్క ప్రాదాన్యతతో నినాదాలు కొనసాగారు.

ఈ కార్యక్రమం కు అద్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ గాంధీ ఆశయాలతో విద్యార్థులు మెలగాలని కళాశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా వుంచాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి నాగలక్ష్మమ్మ , విద్యార్థులు లేక్చరేర్స్ పాల్గొన్నారు.

## ఆశిని ఎస్టేట్ మరియు కన్స్ట్రక్షన్ వారి ఆద్వర్యంలో ఉచితంగా మంచినీటి సరఫరా

భీమునిపట్నం: ఆశిని ఎస్టేట్ మరియు కన్స్ట్రక్షన్ అధినేత లైన్ ఎ. వి. వర్మరాజు స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఈ మధ్య కాలంలో నీటి సమస్య అధికంగా ఉండటం గమనించి ఆయన వుయ్ కేర్ యు సంస్థ ఆధ్వర్యంలో పరిసర ప్రాంతాల్లో ఉచితంగా మంచినీటి సరఫరా చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈసందర్భంగా ఈ వాటర్ ట్యాంక్ ను ఆశిని ఎస్టేట్స్ లో పి. మోజేష్ అయ్య మరియు లైన్ ఏ.వి. వర్మరాజులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఆశిని కుటుంబ సభ్యులు మరియు లైన్స్ క్లబ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వుయ్ కేర్ యు వెంపాడ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎవరికైన నీరు సమస్య ఉంటే ఈ ఫోన్ నెంబరును




8500264289 సంప్రదించవచ్చని తెలిపారు.

## నాడు త్యాగాలు -నేడు సేవలు

### యోగివేమన మందిరం రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పుస్తకాలు-దుస్తుల పంపిణీ



కాకినాడ: భారతదేశం స్వేచ్ఛ కోసం ఎన్నో త్యాగాలు చేసి మనకు స్ఫూర్తిగా నిలబడిన త్యాగధనులను తలచుకుంటూ నేటి సమాజం లో సేవా కార్యక్రమాలతో పునరంకితం కావడమే నిజమైన స్వాతంత్ర్యపు స్ఫూర్తి అని యోగి వేమన మందిరం- రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు బస ఆంజనేయ రెడ్డి పేర్కొన్నారు .కాకినాడ సూర్యరావుపేట లో ఉన్న యోగివేమన మందిరం రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 73 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు పలకలు వృద్ధ స్త్రీలకు దుస్తుల పంపిణీ కార్యక్రమాలను నిర్వహించారు. అంతకు ముందు భారత జాతీయ పతాకాన్ని అధ్యక్షులు బస ఆంజనేయులు రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ సందేశాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో యోగివేమన మందిరం రెడ్డి సంక్షేమ సంఘం కార్యదర్శి కిలిం బాలాజీ రెడ్డి స్వాగతం పలికారు. కార్పొరేటర్లు గుజ్జు దుర్గా లక్ష్మణ్ రెడ్డి, రోకళ్ల సత్యనారాయణ, సీరపు వెంకటరమణా రెడ్డి ,దారపు రామిరెడ్డి, ఉపాధ్యక్షులు సంకురు గోవిందరాజులు రెడ్డి, సంకురు , జాయింటెసెక్రటరీ బోర వెంకటేశ్వర రావు, కోశాధికారి చాట్ల గోవిందరాజులు, సాడి ఆనంద్ , సరగడ శ్రీనివాస్ రెడ్డి, సరగడ వెంకటరమణా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,దారపు నాగేశ్వరరెడ్డి కాలపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొయ్య వెంకటరమణా రెడ్డి, చిల్లా రమణ, సంజయ్ నగర్ ప్రతినిధి చాట్ల నూకరాజు రెడ్డి ,బట్టు సత్తిబాబు రెడ్డి,బొదిరెడ్ల సత్తిబాబు రెడ్డి, దువ్వి ఆదిరెడ్డి,స్వామి నగర్ ప్రతినిధి మట్టరాము,బాకీ తోటయ్యరెడ్డి, కాకినాడ నగరంలోని పలువురు రెడ్డి సోదరులు పాల్గొన్నారు.



ఉత్తరాంధ్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 73వ స్వాతంత్ర్యదినోత్సవం జీవీఎంసీ గాంధీ బొమ్మ దగ్గర ముఖ్య అతిధిగా బైపా అరుణ్‌కుమార్ పిల్లలకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేస్తున్న దృశ్యం. గంట్యాడ శంకరరావు, కంచర దాలమ్‌దొర, పులగపూరి ఆశ, కాళ్ళ శ్రీనివాస్ తదితరులు.




గ్రేటర్ విశాఖ 12వ వార్డు మాజీ కార్పొరేటర్ ముక్కా ముత్యాలనాయుడు ఆధ్వర్యంలో 73వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా సాయిదుర్గా ఆటోస్టాండ్‌లోని జెండావందనం దృశ్యం

## సింహాచలం వీధి వీధినా జాతీయ జెండా రెపరెపలు

సింహాచలం: 72 వ వార్డు సింహాచలంలో వీది వీదిన మువ్వన్నెల జాతీయ జెండా రెపరెపలాడింది. 73 వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని అడవివరం కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఆవరణంలో జాతీయ పతాకం ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమమును ఎస్ టి పి లక్ష్మి కుమార్ మాస్టర్ గారు మరియు వాణి విద్యా విహార్ పాఠశాల ఉపాధ్యాయుల పర్యవేక్షణలో జరిగింది ముందుగా విద్యార్థులు వందేమాతరం గీతాన్ని ఆలపించారు తదుపరి సొసైటీ అధ్యక్షులు శ్రీ కర్రి అప్పలస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు వాణి విద్యా విహార్ పాఠశాల విద్యార్థులకు స్వీట్స్, బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది మరియు ఉపాధ్యక్షులు వరం బాబు పాలకవర్గ సభ్యులు గంట్ల కిరణ్ బాబు, మరియు బంటుమిల్లి మహేశ్వరరావు, మజ్జి సూరిబాబు, కొలుసు గుర్నాథరావు, లోగిశ గణేష్, గొంతున రామకృష్ణ, మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు. కాపుదిబ్బ వరాహ దేవారయులు



తూర్పు కాపు సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాపు సంఘం అధ్యక్షుడు వెన్ని భాస్కర్ రావు జండా ఆవిష్కరణ చేయగా కాపు సంఘం ఏ పి రాష్ట్ర సెక్రటరీ లోగిస గణేష్ యెర్ర వరంబాబు దాసరి కనకరాజు పాల్గొన్నారు. అడివివరం ప్రభుత్వ పాటశాలలో టీడీపీ 72 వ వార్డ్ అధ్యక్షుడు పి వి నరసింహం పిల్లలకు చాక్లెట్లు బిస్కెట్ లు పంపినీచేయగ ఈ కార్యక్రమంలో లండ శ్రీను పంచదార్ల శ్రీను తదితరులు పాల్గొనగా సింహాచలం దేవస్థానం కార్యాలయంలో ప్రభుత్వ హాస్పిటల్ లో డాక్టర్ జగదీష్ వాసుదేవ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు

## ఏపీ ప్రభుత్వానికి 10 అత్యాధునిక అంబులెన్స్‌లను అందించిన గంగవరం పోర్టు




గాజువాక: సుమారు రూ. 2కోట్ల 50లక్షల విలువగల 10అత్యాధునికమైన అంబులెన్స్‌ల కొనుగోలుకు ఏపీ ప్రభుత్వానికి గంగవరంపోర్టు యాజమాన్యం నిధులను మంజూరు చేసింది. ఈ మేరకు కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించిన ఒక కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సీఈఓ సాంభశివరావు(ఐపిఎస్ రిటైర్డ్), సిఈఓ జనార్ధన్‌రావు, గంగవరం పోర్టులు సంయుక్తంగా రూ.2.50కోట్ల చెక్‌ను జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్‌కు అందజేసారు. ఈ సంధర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ గంగవరం పోర్టు యాజమాన్యం ఎల్లప్పుడూ రాష్ట్ర సామాజిక అభివృద్ధికోసం ముందుంటుందని అన్నారు. ఏపీ ముఖ్యమంత్రి నిర్వహిస్తున్న కార్యక్రమాలపట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరికీ మెరుగైన వైద్యం, ఆరోగ్యసంరంక్షణ అందించడంతోపాటు, మారుమూల ప్రాంతాలలో సైతం చక్కటి పరిపాలన ఫలాలు చేరాలన్న లక్ష్యంతో పనిచేస్తు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్‌జగన్ మోహన్‌రెడ్డికు మద్దతునందించడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. నూతనంగా 108అంబులెన్స్ సమకూర్చుకునేందుకు ఈ తోడ్పాడుఅవుతందని అన్నారు. క్రిటకల్‌కేర్, యాక్సిడెంటల్‌కేసులలో రెస్పాన్స్, సమయం గణనీయంగా తగ్గించడంలో సహాయపడుతుందని అన్నారు. ఈ వాహనాలలో బేసిక్ లైఫ్ సపోర్ట్ వ్యవస్థకు బదులుగా అత్యాధునిక లైఫ్‌సపోర్ట్ వ్యవస్థ అందుబాటులో ఉంటుందని అన్నారు. అంబులెన్స్‌ల కారణంగా ఫ్లీట్ సైజ్ పెరగడంతోపాటు కాలర్‌కు 25-30 నిమిషాల లోపుగా చేరుకునేందుకు అనువుగా సర్వీస్ పాయింట్లను సైతం పరిచయం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సీఎస్‌రాజు, బి.బాలకృష్ణ, ఎల్‌పీఎస్ రామునాయుడు, డాక్టర్ జ్యోతి తదితరులుపాల్గొన్నారు.

## అరకులో ఘనంగా ఆగస్టు 15 సంబారాలు

అరకులోయ: మండల నియోజక వర్గంలో గల పలు ప్రాంతల కార్యలాయల్లో,పాఠశాలల్లో ఆసుపత్రిల్లో 73 వ, గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక తహశీల్దార్ కార్యలయంలో అరకు శాసన సభ్యులు చెట్టి.పాల్గుణ పాల్గొని జాతీయ జెండాను వెగుర వేశారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగపలం నేటి ఆగస్టు 15 వేడుకలని, ఈ సంబారలను భారతీయులంత సగర్వంగా జారుకుంటున్నారని అన్నారు.అలాగే భస్కీ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఈ గణతంత్ర వేడుకలు ఘనంగా రంగు రంగుల పూల కాగితాలతో అలంకరణగా అలంకరించారు.ఈ సంధర్భంగా గ్రామ పెద్దలు మాజి సర్పంచ్ బలరాం మరియు ప్రాధనోపాధ్యయులు ప్రసాద్, హాస్టల్ వార్డెన్ కేశవరావులు పిల్లలకు ఆట పాటలాడిన సంధర్భంగా మొదటి, తృతీయ, ద్వితీయ బహుమతులు అందజేశారు..హుకుంపేట ఉప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సిబ్బంది ఈ స్వాతంత్ర్య సందర్భంగా భారత జాతీయ మూడు రంగుల జెండాను వేగుర వేశారు.ఈ సంధర్భంగా ఎచ్.వి శాంతమణి మాట్లాడుతు ఎందరో త్యాగమూర్తులు చేసిన త్యాగ పలమే ఈ స్వాతంత్ర్య వేడుకలు అన్నారు.అలాగే మన్యంలో బెస్ట్ డాక్టర్ అవార్డు మన పి.ఎచ్.సి మన డాక్టర్ అనుష మేడం గారికి రావడం జిల్లా కలెక్టర్ చేతుల మీద అవార్డు అందుకోవడం చాల సంతోషంగా ఉందని అన్నారు.అలాగే హెల్త్ అసిస్టంట్ నీలంబర్ మాట్లాడుతు మన్యంలో మన పి.ఎచ్.సి నుండి మన డాక్టర్ గారికి అవార్డు రావడం అది జిల్లా అధికారుల ద్వారా తీసుకోవడం చాల సంతోషంగా ఉందని అన్నారు.ఈ వేడుకలో ఫార్మసిస్టు శిరీష,ఎచ్.వి జానకమ్మ,హెల్త్ అసిస్టంట్ లు అప్పలరాజు, నీలాంబర్,చిట్టిబాబు,బాలయ్యదొర, కామేష్, ఏ.ఎన్.ఎమ్, విజయ, చంద్రమ్మ, దేవి, పద్మజ,అటెండరు నారయణ,డ్రైవర్ గుర్రాన్న, సుమిత్రలు పాల్గొన్నారు.అలాగే కాంగ్రెస్ నియోజక వర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పాచిపెంట.శాంతకుమారి తన లాడ్జీ వద్ద ఘనంగా 73 వ, గణతంత్ర దినోత్సవం తన కార్య కర్తలతో జరుపుకున్నారు.

## రోలుగుంటలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

రోలుగుంట: రోలుగుంట లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ కె.ప్రభాకర్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లింగయ్య ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో సూపరిండెంటెంట్ శేఖర్, ఇఒపిఆర్‌డి మల్లికార్జునరావు, మండల వైసిపి నాయకులు, స్థానిక సర్పంచ్ పోతల శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు మడ్డు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



## భారత చరిత్రలో
# వాలంటీర్ల వ్యవస్థ మార్గదర్శకంగా ఉండాలి

- వార్డు వాలంటీర్లు 50 ఇళ్లకు ప్రభుత్వ సేవలందించాలి
- ప్రతీ వాలంటీర్‌కు ఐదువేల గౌరవ వేతనం
- రాష్ట్ర మార్కెటింగ్ మరియు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మోపిదేవి వెంకటరమణ



విశాఖపట్నం: వార్డు వాలంటీర్లు వారికి కేటాయించిన 50 ఇళ్లకు కుటుంబంలో ఒకరిగా ఉంటూ ప్రభుత్వ సేవలందించాలని రాష్ట్ర మార్కెటింగ్ మరియు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మోపిదేవి వెంకటరమణ పేర్కొన్నారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం సైలాడ పైడితల్లి నాయుడు కళ్యాణ మండపంలో గ్రామ, వార్డు వాలంటీర్ల వ్యవస్థను గురువారం ఆయన లాంఛన ప్రాయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వతంత్ర్య భారత చరిత్రలో వాలంటీర్ల వ్యవస్థ మార్గదర్శకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.93 లక్షల గ్రామ వాలంటీర్లు, 74,659 మంది వార్డు వాలంటీర్లను ఎంపికచేసి, శిక్షణనిచ్చారని వెల్లడించారు. స్వాతంత్ర్య దినోత్సవ శభ తరుణం లో వాలంటీర్లకు బాధ్యతలు అప్పగించడం సంతోషదాయకంగా పేర్కొన్నారు. వార్డు గ్రామ వాలంటీర్లు ఆయా వార్డులకు, కుటుంబాలకు కేర్ టేకర్స్‌గా వ్యవహరించాలని ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకోవడంతోబాటు పరిష్కారానికి ప్రభుత్వ దృష్టికి తీసుకోవడంతో బాటు పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. వాలంటీర్స్ అంటే స్వచ్ఛంద సేవకులు అని అర్ధమని, ఉత్తి సేవే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి వాలంటీర్‌కు 5,000 గౌరవ వేతనం అందజేయడం హర్షనీయమని అభిప్రాయపడ్డారు.

కార్యక్రమానికి ఆధ్యక్షత వహించిన పి.యం.ఆర్.డి.ఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ వాలంటీర్లు నిష్పక్షపాతంగా, అవినీతిరహితంగా సేవలందించాలని పేర్కొన్నారు.

పార్లమెంటు సభ్యులు యం.వి.వి. సత్య నారాయణ, గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్, సిటీపోలీస్ కమిషనర్ ఆర్.కె.మీనా, జివియంసి కమిషనర్ డా.జి.సృజన తదితరులు గ్రామ/వార్డు వాలంటీర్స్ వ్యవస్థ లక్ష్యాల గురించి వివరించారు. అనంతరం వార్డు వాలంటీర్లకు గుర్తింపు కార్డులు అందజేశారు.

# దేవుడు స్క్రిప్ట్ భలే రాశాడు : చంద్రబాబు

అమరావతి: దేవుడు స్క్రిప్ట్ భలే రాశాడని తెదేపా అధినేత చంద్రబాబు వ్యాఖ్యానించారు. పరోక్షంగా సీఎం జగన్‌ను ఉద్దేశించి ఆయన ట్వీట్ చేశారు.

ఎవరైతే అమరావతిని గ్రాఫిక్స్, భ్రమరావతి అంటూ అబద్ధాలు చెప్పారో వాళ్ల చేతనే ఇప్పుడు అక్కడ లైటింగ్ పెట్టించి దాన్ని మరింత అందంగా చూపించేలా చేశాడని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏపీ ప్రభుత్వం తాజాగా సచివాలయానికి అమర్చిన విద్యుద్దీపాల అలకంరణ ఫోటోలను చంద్రబాబు తన ట్విటర్‌లో పోస్ట్ చేశారు.

# ఘనంగా ఏపీ కాంగ్రెస్ మహిళాధ్యక్షురాలు రమణికుమారి పుట్టినరోజు వేడుకలు



మాధవధార : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి పుట్టినరోజు వేడుకలు ఆమె నివాసంలో ఘనంగా నిర్వహించారు. 73వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆమె అందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ సందర్భంగా రమణి కుమారి తమ ఆధ్వర్యంలో పార్టీని ఉన్నత స్థాయిలో నడిపిస్తూ పలు పదవులను అలంకరించి ఉన్నత స్థితికి చేరుకోవాలని అభిలషించారు. అనంతరం రమణికుమారికి వివిధ పార్టీల ప్రముఖులు, వ్యాపార వేత్తలు, పలు అనుబంధ సంఘాల నాయకులు, గ్రేటర్ విశాఖ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, అభిమానులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, విశాఖపట్నం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి యడ్ల ఆది రాజు, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు సంకు వెంకటేశ్వరరావు, మూల వెంకటరావు, జీవీఎంసీ కాంటాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వావిలాపల్లి సత్యనారాయణ(భాను) , ఆర్గనైజింగ్ సెక్రటరీ

పైడి వెంకట సత్యం, ఆంధ్రప్రదేశ్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కంచరాన సూర్యనారాయణ, గోపాలపట్నం స్కూల్ హెడ్ మాస్టర్ రజనీ, సనపల ఉమాపతి ఉపాధ్యాయ బృందం, వై ఎస్ ఆర్ సీపీ నాయకులు సనపల చంద్రమౌళి, బెహరా భాస్కరరావు, పప్పల సునీత, బాగాది విజయ్, వుడా రవి, యువసేన నాయకుడు కంపర సత్తిబాబు, బెహరా విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ బెహరా చైతన్య, మాజీ కార్పొరేటర్ జగ్గుపల్లి అప్పారావు, బాణాల శ్రీనివాస్, పి సీసీ మాజీ సంయుక్త కార్యదర్శి డాక్టర్ బొగ్గు శ్రీను, జనసేన నాయకుడు డాక్టర్ బొడ్డిపల్లి రఘు, టీడీపీ నాయకులు సనపల వజ్రప్రసాద్, సనపల కీర్తి, జబ్బర్దాస్త్ ఫేమ్ సనపల రమేష్, మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నంబాల ఈశ్వరరావు, కార్యదర్శి సనపల శ్రీకాంత్, బీజేపీ నాయకులు సనపల సత్యనారాయణ, చౌదరి కళ్యాణ్ కుమార్,వావిలాపల్లి వెంకటరావు, వావిలాపల్లి మురళీ, మూల భాను, అధ్యక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గున్నారు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారిని పుట్టినరోజు సందర్భంగా సన్మానించి కేక్ తినిపిస్తున్న బెహరా భాస్కరా రావు, సంకు వెంకటేశ్వరరావు

# అభివృద్ధి పథంలో పుదుచ్చేరి
## మంత్రి మల్లాడి



యానాం : ముఖ్యమంత్రి వి నారాయణస్వామి సారధ్యంలో పుదుచ్చేరి ప్రభుత్వం అన్ని రంగాలలో అభివృద్ధి పథకంలో నడుస్తుందని పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పేర్కొన్నారు .గురువారం ఉదయం స్థానిక జి.ఎం.సి.బాలయోగి క్రీడా ప్రాంగణంలో జరిగిన 73వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించారు .ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మల్లాడి 73వ స్వాతంత్ర దినోత్సవ జెండాను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలనాటి త్యాగ శీను ల ఫలితమే ఈ స్వతంత్ర దినోత్సవం అని పుదుచ్చేరి లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సుమారు మూడున్నర సంవత్సరాల కాలములో ఇన్ని అడ్డంకులు వచ్చినాను వాటినన్నిటిని ఎదుర్కొని ముఖ్యమంత్రి నారాయణ స్వామి సారధ్యంలో అన్ని రంగాలలో అభివృద్ధి పథకంలో నడుస్తోందన్నారు .ముఖ్యంగా యానం నియోజవర్గంలో 24 కోట్ల రూపాయలతో చేపట్టిన ఎస్సీల సొసైటీ భూములకు రెండు పంటలకు నీరు ఇచ్చే విధంగా పంపించు స్కీము సెప్టెంబర్ నెలలో ముఖ్యమంత్రి సే ప్రారంభించనున్నట్లు తెలిపారు .రక్షిత మంచి నీటి కొరకు 50 కోట్ల వ్యయంతో నియోజవర్గం మూడు జోన్లుగా చేసి మొత్తం పాత పైపులైన్లు తొలగించి కొత్త లైన్ లతో త్రాగునీరు కొరకు ఇబ్బందులు లేకుండా చేస్తానన్నారు ఈ పనులను త్వరలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా దేశంలో 5వ బ్రాంచ్ అయినా జిప్మెర్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని కేంద్ర అనుమతులతో యానం కి తీసుకు రావడం జరిగిందని వీటి నిర్మాణ పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు.గోపాల్ నగర్ లో 50 పడకల ఆయుష్ ఆసుపత్రి ,నర్సింగ్ కోర్సులకు సంబంధించిన జి ఎన్ ఎం, ఏ ఎన్ ఎం క్లాసుల కొరకు బిల్డింగు ,గిరి యాం పేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల బిల్డింగ్ ,ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ ,ఎమ్మెస్సీ జువాలజీ ,ఎమ్ ఎస్ సి బోటని ,తదితర కోర్సులను త్వరలో యానం తీసుకురానుపేద ప్రజలకు ప్రభుత్వం ఇచ్చే న్నట్లు తెలిపారు ,గిరి యాన్ పేటలో త్వరలో నిర్మించే ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అన్నివిధాల ఉపయోగపడే కొత్త కోర్సులను ఈ కళాశాలలో ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు .యానం పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ,,క్రీడా మైదానాల అభివృద్ధి గిరి యాం పేటలో అంతర్జాతీయ క్రికెట్ మైదానం ఠాగూర్ కల్చర్ సెంటర్ తదితర అభివృద్ధి పనులను త్వరలో చేపట్టి 2020 కల్లా అన్ని పనులు పూర్తి చేస్తాను అన్నారు .సుమారు 4 కోట్ల తో నిర్మించిన అంబేద్కర్ విజ్ఞాన భవనమును త్వరలో ప్రారంభించి విద్యార్థులకు పోటీ పరీక్షలకు సంబంధించిన కోచింగ్ ఇప్పించడం ఉన్నట్లు తెలిపారు .ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చే వెల్ఫేర్ స్కీమ్స్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు .యానాం అభివృద్ధికి ,యానాం ప్రజల అభివృద్ధికి ఎప్పుడు కష్టపడుతూనే ఉంటానని ప్రజల అభివృద్ధి నా ధ్యేయమన్నారు .అనంతరం పోలీసు వందన స్వీకారం ,వివిధ దళాల సే కవాతు ,విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు,శతకాల ప్రదర్శన ఘనంగా జరిగాయి ,వివిధ శాఖల వారికి అవార్డుల ప్రధానం ,బహుమతుల ప్రధానం మంత్రి చేతుల మీదుగా అందజేశారు .ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి శివరాజ్ మీనా ,ఎస్పీ రచనా సింగ్ ,సీఐ భక్తవత్సలం ,వివిధ శాఖల ఉన్నతాధికారులు ,నాయకులు ఆయా పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు .

# మహాత్ముల త్యాగం మరువలేనిది
### వైసీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె రాజు



కంచరపాలెం : ఎన్నో పోరాటాలు , మరెన్నో ఉద్యమాలు చేసి మన దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహాత్ముల త్యాగం మరువ లేనిదని వైసీపీ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కెకె రాజు పేర్కొన్నారు . ఈమేరకు జీవీఎంసీ 35వ వార్డు పరిధి అప్పర్ జై ప్రకాష్ నగర్ వద్ద సంజయ్ యువజన సంఘం, బాపూజీ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం ఉదయం నిర్వహించిన చేసిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ఆయన మువ్వన్నెల జండా ఎగురవేసి వందనం చేశారు. వేడుకల్లో భాగంగా చిన్నారులు జాతీయ గీతం ఆలపించారు. నేటి యువత స్వతంత్ర సమరయోధులను ఆదర్శప్రాయంగా తీసుకొవాలని ఈ సందర్భంగా కెకె రాజు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బాగంగా చిన్నారులకు మిఠాయిలు అందజేశారు. సంజయ్ యువజన సంఘం అద్యక్షుడు వి.కొండబాబు, తాడి కాంతారావు, జి.శ్యామ్ ప్రశాద్, బాపూజీ యువజన సంఘం అద్యక్షుడు వై .నరహరి, కార్యదర్శి ఎం.వి గణేష్, ఎన్ .సత్తిబాబు, పెద్ద సంఖ్యలో కోలని వాసులు , మహిళలు పాల్గొన్నారు .

## వృద్ధ దంపతులకు సాహస అవార్డు

*చెన్నై: తమిళనాడులో కొద్ది రోజుల క్రితం ఇద్దరు వృద్ధ దంపతులు తమపై దాడికి దిగిన దొంగలను వీరోచితంగా ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. వారికి తమిళనాడు ప్రభుత్వం సాహస పురస్కారంతో సత్కరించింది. ఈ మేరకు స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి పళనిస్వామి వారికి ఈ పురస్కారం ప్రదానం చేశారు.*

# రాజ్‌భవన్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు





అమరావతి: హైదాబాద్‌లోని రాజ్‌భవన్‌లో రాఖీ వేడుకలు ఘనంగా జరిగాయి. పలువురు విద్యార్థినులు, బ్రహ్మకుమారీలు రాజ్‌భవన్‌కు వచ్చి గవర్నర్ నరసింహన్‌కు రాఖీ కట్టారు. అనంతరం ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఏపీ రాజ్‌భవన్‌లోనూ రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

విద్యార్థులు, బ్రహ్మకుమారీలు గవర్నర్ బిశ్వభూషన్‌కు రాఖీ కట్టి ఆశీస్సులు తీసుకున్నారు.

ఈ సందర్భంగా వారి క్షేమ సమాచారన్ని గవర్నర్ అడిగి తెలుసుకున్నారు.

# నూతన అన్వేషణల ద్వారా దేశానికి సమున్నత స్థానంలో నిలపాలి
### వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ



సాగర్‌నగర్ : 73వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని గురువారం గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. విశ్వ విద్యాలయం ఆవరణలోని గాంధి విగ్రహం వద్ద జాతీయ పతాకాన్ని వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ ఎగురవేసి జెండా వందనం చేశారు. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి. బాలాజి, ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ అనితారావు, డాక్టర్ ఎలిజిబెత్‌రాణి, ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, ప్రొఫెసర్ ఎస్.గణపతి, ప్రొఫెసర్ మోహన్, ప్రొఫెసర్ శరత్‌చంద్రబాబు, డాక్టర్ ఎస్.కనకలక్ష్మి, ఎన్‌సిసి అధికారి ఎన్ శ్రీనివాసరావు, డాక్టర్ పరిమళ వేణు, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ వి.స్వామి, విద్యార్ధి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్ర, ఫిజకల్ ఎడ్యుకేషన్ విభాగం డైరక్టర్ కె.రామ కృష్ణారావు తదితరులు పాల్గొని జెండా వందనం చేశారు.

ఈ సందర్భంగా వైస్-ఛాన్సలర్ మాట్లా డుతూ శాస్త్ర సాంకేతిక రంగంలో నూతన అన్వే షణల ద్వారా దేశాన్ని సమున్నత స్థానంలో నిలపడానికి అధ్యాపకులు, విద్యార్థులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గీతం విశ్వవిద్యా లయం దేశం గర్వించదగ్గ మానవ వనరులను అన్ని రంగాలకు అందించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోందని దీనికి ప్రతి ఒక్కరి సహ కారం అవసరమన్నారు. కార్యక్రమంలో సీనియర్ ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా పలవురు విద్యార్థులు దేశ భక్తి గీతాలతో ఆహూతులను ఆకట్టుకున్నారు.



గురువారం చొక్కాకుల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ట్రస్ట్ వ్యవస్థాపక అద్యక్షుడు చొక్కాకుల వెంకటరావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com